Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 304 | కరీంనగర్ | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం**

**- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, మార్చి 23 : నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ

11 లో

## ఓఆర్ఆర్‌పై డిసిఎంను ఢీకొన్న కారు

**- దివంగత మాగంటి కూతుళ్లకు ప్రమాదం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూతుళ్లు ప్రయాణిస్తున్న వాహనం ప్రమా దానికి గురైంది. ఆదివారం రాత్రి మాగంటి కూతుళ్లు ప్రయాణి స్తున్న కారు ఓఆర్ఆర్‌పై గచ్చిబౌలి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వైపు వెళ్తుండగా డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కూతురు అక్షరకు తీవ్రగాయాలు కాగా.. చిన్నకూతురుతో పాటు మరో వ్యక్తికి స్వల్పగాయాల య్యాయి. దీంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. నార్సిం గ్ పోలీస్ అకాడమీ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద కూతురు అక్షర చికిత్స అనంతరం కోలుకుం టుందని, చిన్న కూతురు స్వల్ప గాయాలపాలైందని కుటుంబసభ్యులు తెలిపారు. తమ స్నేహితులను ఎయిర్‌పోర్టులో వదిలిపెట్టి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్



**- రైతు బంధును 15 వేలు అని, 12వేలకు కుదింపు**

**- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?**

**- బడ్జెట్‌పై చర్చలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. 'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో

11 లో

## హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం**

**- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు**

**- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ**

**- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్**

**- శాసమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 :ఎలివేటెడ్ కారిడార్ల తో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీ జోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన

11 లో

## మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

**- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత మీదే**

**-బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : తెలంగాణ అసెంబ్లీలో బ్జడెట్ చర్చలు వాడివేడిగా సాగుతున్నాయి. బీఆరఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆరఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు. పాండవులు సంపాదించింది కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. విరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోందని అంటూ ఆమె ఎద్దేవా చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలోనే రైతులకు అప్పులు ఉన్నాయని చెబుతున్నారని, మరి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారని సీతక్క ప్రశ్నించారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను వంచించిందని, ఇప్పుడు ఆరు నెలల తమ పాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. తెలంగాణ



ఉద్యమమే నిధులు, నియామకాల కోసం జరిగిందని గుర్తు చేసిన సీతక్క, బీఆరఎస్ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చిందని నిలదీశారు. కేవలం నోటిఫికేషన్లు ఇస్తే సరిపోదని, తాము అధికారంలోకి రాగానే వేల సంఖ్యలో నియామక పత్రాలు అందజేసి పేద కుటుంబాల్లో వెలుగులు నింపామని స్పష్టం

11 లో

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం


**- వారి బకాయల చెల్లింపులో నిర్లక్ష్యం**

**- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : ప్రభుత్వ ఉద్యోగలు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో

11 లో



## విద్యుత్ శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

**రెండు కుటుంబాలకు కోటి చొప్పున చెక్కులు అందచేత**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అందేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాం.సీపెక్ సర్వే ప్రకారం తేలిన కుటుంబాలన్నింటికీ రూ.5 లక్షల బీమా వర్తిస్తుంది కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన

11 లో

## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

**- నోటీసులు జారీ చేసిన హైకోర్టు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టి వేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై

11 లో

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

**- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం**

**- బిఆర్ఎస్ వదిలిన మూడు డీఎలు కూడా చెల్లిస్తాం**

**- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు**

**- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆరఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్

11 లో

## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

**- యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు**

**- లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి**



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, మార్చి 23 : పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్‌సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్

11 లో

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

**- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం**

**- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమి తిని రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని పేర్కొ న్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ.5 లక్షల బీమా ఆయా కుటుం బాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చా మని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టా మని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్

11 లో

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

**- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు**

**- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్**

**- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్ చంద్ గార్గ్‌ను సలహా దారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు

11 లో

# మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

## - క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ... ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టార్గెట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సెల్లర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రొడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

### ప్రభుత్వ వివక్షకు నిరసనగా...

# జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, మార్చి 23 : జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా ఈ నెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్ ఐ అండ్ పీఆర్ ఆఫీస్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్ష చూపుతుందని చెప్పడానికి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనమని అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ వేయలేదని, పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసంఆపత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 25న తలపెట్టిన "ఛలో హైదరాబాద్-ఐఅండ్ పీఆర్ ఆఫీస్" ఆందోళన కార్యక్రమంలో రాష్టవ్యాపితంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ కోసమే సింగరేణి సేవ్ జాతా

## - సంస్థలో జరిగిన కుంభకోణాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

## - వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ డిమాండ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 23 : సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ కోసం ఏఐటీయూసీ చేపట్టిన సేవ్ సింగరేణి జాతాను కొన్ని కార్మిక సంఘాలు పనిగట్టుకొని విమర్శించడం సిగ్గుచేటని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా సింగరేణి సంస్థ ఇప్పటికే దివాలాతీసే పరిస్థితులు దాపురించాయని అన్నారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, ప్రభుత్వం సంస్థకు బకాయిపడ్డ 51వేల కోట్ల రూపాయలు చెల్లించకపోవడంతో కొత్త గనులు రాక సింగరేణిలో ఉద్యోగాల భర్తీ జరగడం లేదని, కార్మికులకు జీతాలివ్వడం కూడా కష్టమవుతోందన్నారు. స్ట్రక్చర్ సమావేశాలలో జరిగిన ఒప్పందాలు కూడా అమలు కావడం లేదన్నారు. గత సంవత్సరం జరిగిన దానికన్నా ఉత్పత్తిని ఎక్కువ చేసి చూపెట్టడం జరిగిందని, ప్రభుత్వ పెద్దల హస్తంతో టెండర్లలో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని మీడియాలో కథనాలు వచ్చాయని, వాటిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. కార్మికులను చైతన్య పరిచి, పోరాటాలకు సిద్ధం చేయాలని, హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం ఈనెల 18 నుండి 30 వరకు సేవ్ సింగరేణి పేరిట జాతాను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. తాము చేపట్టిన జాతాను అభినందించాల్సింది పోయి ఓర్వలేని ఐఎన్టియుసి, సిఐటియు సంఘాలు అనవసరపు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి చేతనైతే తాము చేపట్టిన జాతాకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమం ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు వంటా వార్పుతో జరిగే ధర్నా కార్యక్రమంతో ముగుస్తుందని, ఈ ధర్నా కార్యక్రమంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వీరభద్రం, ముస్కె సమ్మయ్య, బ్రాంచి నాయకులు సంకె అశోక్, రంగు శ్రీను, సయ్యద్ సోహెల్, విజయలక్ష్మి, ఆకునూరి శంకరయ్య, ఎంఎ గౌస్, దాసరి శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, ఏవీఎస్ ప్రకాష్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, మడ్డి కిరణ్, బొల్లి శ్రీనివాస్, ఎర్రగొల్ల చేరాలు, చెప్యాల మహేందర్ రావు, పడాల కనకరాజు, కలవల జగన్, దుర్గం ఈశ్వర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ సమగ్ర అబివృద్ధియే లక్ష్యం

## - నీటి వృధా తగ్గించాలి, సమస్యల వలయంగా 2వ డివిజన్

## - కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మార్చి 23 : భద్రాద్రి జిల్లా కొత్తగూడెం-పాల్వంచ జంట నగరాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సేవలు కొనసాగుతాయని కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పాల్వంచ రెండో డివిజన్లో కార్పొరేటర్ భవిత, డిప్యూటీ మేయర్ లలిత తో కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక అమ్మవారి దేవాలయంలో పూజలు అందుకుని డివిజన్లోని సమస్యలు ప్రజల ద్వారా తెలుసుకున్నారు. పారిశుధ్య కార్యక్రమాల సరళిని పరిశీలించారు. సమస్యలపై తక్షణమే స్పందిస్తూ అధికారులకు సూచన ఇచ్చారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యల వలయంగా రెండో డివిజన్ ఉందన్నారు. డివిజన్లో పలుచోట్ల నూతనంగా రోడ్లు, డ్రైలైన్లు, వీధి దీపాలు కు సంబంధించిన నూతన కరెంటు లైన్లను ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ప్రజలు నీటి వృధా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా నేడు మనమందరం ఈ బాధ్యతలను స్వీకరించామన్నారు. వార్డ్ ఆఫీసర్లు డివిజన్లోని వీధి దీపాలు సమస్యలను గుర్తించాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ క్షేత్రస్థాయి ఆఫీసర్లు నీరు వృధా పై డివిజన్ ప్రజలకు సూచనలు ఇచ్చి తదుపరి కార్పొరేటర్ల సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ లలిత మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలు వారి సమస్యలను నేరుగా కార్పొరేటర్లకు తెలియజేయాలన్నారు. మునుపెన్న చూడని సమస్యలు రెండవ డివిజన్లో ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి ప్రణాళి సారించాలన్నారు.

రెండో డివిజన్ కార్పొరేటర్ భవిత మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ రాము, శానిటైజర్ ఇన్స్పెక్టర్ రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తుమ్మల శివారెడ్డి, ముద్ర బోయిన శ్రీను, ఉన్నం నాగేశ్వరరావు, రాహుల్, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ మరియు మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

## కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, మార్చి 23 : తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి.

వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరఫు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.



# ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలు


## నిర్వహణ కమిటీ కన్వీనర్ కే.స్వామి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 23 : హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ సాంస్కృతిక, సామాజిక, సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీలలో గోదావరిఖని ఆర్కే గార్డెన్స్ లో నల్లవజ్రం అవార్డ్స్, ఉగాది పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు కార్య నిర్వహణ కమిటీ కన్వీనర్, ఇప్టా జాతీయ సమితి సభ్యులు కే.స్వామి తెలిపారు. సోమవారం స్థానిక తిలక్ నగర్ లో నిర్వహించిన నిర్వహణ కమిటీ సమావేశంలో సీనియర్ కళాకారులు మేజిక్ రాజా తో కలిసి ఆయన మాట్లాడారు. స్థానిక కళాకారుడైన అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ కోల్ బెల్ట్ ప్రాంత కవులు, కళాకారులు, క్రీడాకారులు, పలు రంగాలలో ప్రతిభ కలిగిన వారిని సత్కరించే ఉద్దేశంతో 2021లో మాజీ ప్రధాని పివి నరసింహారావు శత జయంతి ఉత్సవాలు, 2023లో సుమారు 125 మందికి నల్లవజ్రం పురస్కారాలను ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈమారు సుమారు 60 మందిని ఎంపిక చేసి, ఉగాది పురస్కారాలు, నల్లవజ్రం అవార్డులు ఇవ్వనున్నామని, ఈ పురస్కారాల ప్రదానోత్సవం ప్రతియేటా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి క్రిష్ణ సంగీత విభావరి, సినీ, టీవీ నటీ నటులు పాల్గొన్నారని, స్థానిక ఎమ్మెల్యే, మేయర్, సిపి, న్యాయమూర్తి, కలెక్టర్ ను ఆహ్వానించినట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలు కుటుంబ సమేతంగా రావాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, కార్మిక నాయకులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు దయా నర్సింగ్, చంద్రపాల్, జనగామ రాజనర్సు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 23 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

## సామాజిక సమతా వేదిక నాయకుల పిలుపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 23 : బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని ఏప్రిల్ 1 నుండి 14 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నామని సామాజిక సమతా వేదిక నాయకులు వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సామాజిక సమతా వేదిక నాయకులు గుమ్మడి కుమారస్వామి మాట్లాడుతూ సమాజంలో నేటికీ ఇంకా కులవివక్షత పోవడం లేదని, హరిజనులను, అంబేద్కరిస్టులను ఇంకా అస్పృశ్యులుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వారనే భావన ప్రజల్లో ఇంకా ఉందని, అలాంటి భావనను పోగొట్టడానికి ఏప్రిల్ 14న అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని ఏప్రిల్ 1 నుండి 14 వరకు వివిధ కార్యక్రమాల రూపకల్పన చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి, 13న పట్టణంలో భారీ ఊరేగింపు, 14న ప్రధాన చౌరస్తాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందనీ సామాజిక సమతా వేదిక నాయకులు పేర్కొన్నారు. దళిత, బహుజన, మైనార్టీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో వేదిక నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, జెవి రాజు, కోట రవిగౌడ్, పర్లపల్లి రవి, చింత కింది సంపత్, చింటూ, శ్రావణ్, పజల్, నజీముద్దీన్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.



# మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23: మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలలని,జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హరిత అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని సమయానికి మిల్లింగ్ చేసి, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు.ధాన్యం సేకరణ అనంతరం మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట గడువుల్లో పనులను పూర్తి చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.ధాన్యం రవాణా, నిల్వ, మిల్లింగ్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు, ప్రభుత్వానికి నష్టం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మిల్లింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సిసిఎంఎస్‌ను సంబంధిత శాఖ అధికారులు వినియోగించాలి - ప్రభుత్వ కార్యాలయాల్లో పనికి రాని పాత సామాగ్రి తొలగించాలి - పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రిపోర్ట్ అందించాలి - క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం సి.హెచ్.సి ప్రారంభానికి చర్యలు - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, మార్చి 23 : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాఫ్ కదలికల పై జిల్లా అధికారులు పక్కా నిఘా ఉంచాలని , కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావాలని, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పక్షంలో దానికి సంబంధించిన వివరాలతో కూడిన రికార్డు మెయింటెన్ చేయాలని అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం ఆశించిన పురోగతి సాధించ లేదని అన్నారు. ప్రతి కార్యాలయం సంబంధించి పెండింగ్ ఫైల్స్ డిస్పోజల్, వివరాలతో కూడిన రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో పాత కంప్యూటర్, సామాగ్రి పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. కోర్టు కేసుల మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన సి.సి.ఎం.ఎస్. సిస్టం ను అధికారులు వినియోగించాలని, సి.సి.ఎం.ఎస్ లో ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులను నమోదు చేయడంతో పాటు, సంబంధిత కేసులలో జరిగే పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఫీల్డ్ లెవెల్ ఇన్స్ పెక్షన్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా నియమితులయ్యారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ ఎమ్మెల్యేల కంటే ప్రభుత్వ విప్ ముందు ఉంటారని, అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలు ఏర్పాటు చేసే సమయంలో ఒక్కసారి రెవెన్యూ అధికారులతో ప్రోటోకాల్ ఫైనల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారికి సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగ్గా అందించేందుకు గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా పథకాలు మరమ్మత్తు ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలని అన్నారు. గ్రామాలలో చేపడుతున్న త్రాగునీటి సరఫరా పనులకు సంబంధించి ప్రచారం సరిగ్గా ఉండాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్



నిర్మాణం చేపడితే స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి శంకుస్థాపన చేయాలని అన్నారు. 263 గ్రామ పంచాయతీలకు శాస్త్ర వేత్తలతో కూడిన 10 బృందాలు పర్యటించి పంట మార్పిడి విధానం, ఆధునిక సాగు పద్ధతులు, యూరియా వాడకం తగ్గింపు వంటి పలు అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా మార్చి నెలాఖరు నాటికి గురుకుల విద్యార్థుల వైద్య పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంప్ ఏర్పాటు చేసే సమయంలో ముందస్తుగానే ప్రచారం నిర్వహించే ప్రజలు ఆ క్యాంపు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్యశాఖ పరిధిలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ పరిధిలో రైతులకు ఆఖరి తడి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని అన్నారు.విద్యాశాఖ పరిధిలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో నిర్వహించే 99 రోజుల కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వివిధ పథకాల లబ్ధి వివరాలు గ్రామ సభల్లో చర్చ జరగాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర ప్రాంతంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ముగ్గు పోసే పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సమ్మక్క కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా

**కలెక్టర్ కుప్రజాసంఘాల నాయకుల వినతి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23 : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం కొండపెల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ రవాణా నేరాలు జరుగుతున్నాయని,ఈ దాడుల నేపథ్యంలో ఆదివాసీ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతున్నదనీ జిల్లాలో ఆదివాసులకు రక్షణ కరువైందన్నారు. ఈనెల 15 న కెల్కారి జలపతి అనే ఆదివాసేతరుడు పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క ను ప్రేమపేరుతో మోసగించి పెళ్ళిచెసుకోవాలని అడిగినందుకు గర్భవతి అయిన ఆత్రం సమ్మక్కను అత్యంత పాశవికంగా హత్య చేశాడనీ కెల్కారి జలపతి అతనికి సహకరించిన కుటుంబ సభ్యులు,వ్యక్తులపై యస్సీ యస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరం దర్యాప్తు చేపట్టాలని ఆదివాసీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. అదేవిధంగా సమ్మక్క కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా వెంటనే ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 5 ఎకరాల భూమి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీకి అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆత్రం సమ్మక్క కుటుంబ సభ్యులతో పాటు తుడుందెబ్బ జిల్లా నాయకుడు బుర్స పోచయ్య, గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోయం చిన్నయ్య,తలండి మధుకర్,కొలావార్ సేవా సంఘం అధ్యక్షుడు పిట్టల రామస్వామి, తెలంగాణ జన సమితి మంచిర్యాల జిల్లా నాయకులు నీరటి రాజన్న,ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ కెవిపిఎ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు త్రివేణి టి ఏ జి ఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరంగ మాల శ్రీ, సిఐటియు జిల్లా కార్యదర్శి జే రాజేందర్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్, టిఏజియస్ ఉపాధ్యక్షులు నైతం రాజు,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఆత్రం లాలయ్య,ఆయా మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డొల్ల బడ్జెట్ - గోల్మాల్ బడ్జెట్

**- అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం - బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం - కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనంలోకి వెళ్ళింది - భారాస జిల్లా అధ్యక్షురాలు కవిత మాలోత్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 : బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్ “తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్” ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు అన్నీ మోసమేనని, ఇది అంకెల గారడీ కాదు – అంకెలనే మార్చడమని భారాస జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ పేర్కొన్నారు. మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కవిత మాలోత్ మాట్లాడుతూ ఇదే కాంగ్రెస్ దగాకోరుతనానికి నిదర్శనం అని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ ను నేను చూడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కష్టాలు, కన్నీళ్లు, కూల్చివేతలు, పేల్చివేతల పాలనగా మారిందని విమర్శించారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, రైతు భరోసా పెంపుపై స్పష్టత ఇవ్వలేదన్నారు. రూ.12 వేల హామీ అమలు అవుతుందో లేదో కూడా చెప్పలేకపోయారని తెలిపారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, ‘తులం బంగారం’ పేరుతో పేద మహిళలను మోసం చేశారని తెలిపారు.రెండు లక్షల ఉద్యోగాలు, రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. దళితులకు ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షల హామీని పూర్తిగా విస్మరించారని తెలిపారు. ఆ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు అని గుర్తు చేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరికీ ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్ధాలు, మోసాలతో నిండి ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టామని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టేశారు అని చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం చేసారని తెలిపారు. ఒకవైపు 42% రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోసం చేయడమే కాకుండా మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారని తెలిపారు. బడ్జెట్లో బీసీలకు కేవలం 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లలో కలిపి కేవలం 33,116 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. బీసీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని తక్షణమే బీసీలకు 750 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు.

**ఉద్యోగులు, పెన్షనర్ల నిరాశ ఈ బడ్జెట్**

ఉద్యోగులను,పెన్షనర్లను పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. పీఆర్సీపై ఎలాంటి ప్రస్తావన లేదని, ఐదు డీఏలు పెండింగ్లో ఉన్నాయని తెలపారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన



ప్రయోజనాలు ఇవ్వడం లేదన్నారు. పెన్షనర్లకు రావాల్సిన బకాయిలపై స్పష్టత లేదన్నారు. ఆరోగ్య పథకాలపై ఎలాంటి నిర్ణయం లేదని తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్పై హామీ లేదని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలపై కూడా స్పందన లేదని తెలిపారు. బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నం చేసారన్నారు. మహిళలు, పేదలు, నిరుద్యోగులను వంచించిన బడ్జెట్ఇదని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే స్కీమ్‌లకు కేటాయింపులు లేదని తప్పుపట్టారు. అవినీతి ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయించారు తెలిపారు. తులం బంగారం లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, రుణమాఫీపై స్పష్టత లేదు, రైతులను మోసం చేశారని విమర్శించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వస్తుందని, బడ్జెట్లో సరైన కేటాయింపులు చేయలేదని అన్నారు. హైదరాబాదు మూడు భాగాలుగా చేసి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాగునీటి సమస్య ప్రస్తావనే లేదని, కొత్త కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించపోవడం శోచనీయమన్నారు.

**బడుగు బలహీన వర్గాలపై ప్రభావం**

దళితులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయచేయలేదన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాసిన బడ్జెట్ ఇదని, ఈ బడ్జెట్ పూర్తిగా మోసపూరితమైనదే కాకుండా అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నించారని ఆరోపించారు. బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచి, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టివేయబడే డొల్ల, గోల్మాల్ బడ్జెట్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, రావుల రవిచందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్, తెల్ల శ్రీనివాస్ యాదవ్,నాయని రంజిత్,మహబూబ్ పాషా,లూనావత్ అశోక్,వార్డు కౌన్సిలర్లు గుండా రాజశేఖర్,బాణోత్ పద్మ రాము నాయక్,గుగులోత్ నరేష్,బొడ రమ్య నవిందర్,తోట లాలయ్య,గుగులోత్ రవి నాయక్,మర్నేని రఘు, జానీ, పళ్ళ రామ చంద్ర రెడ్డి,అంబాల గోవర్ధన్,మంగళంపల్లి రాజు కుమార్,కర్పూరపు గోపి చంద్,రేపాకుల రమేష్,భూక్య సరోజన, జనక నాగమణి, బొడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగేందర్, బొడ శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, గుగులోత్ శివ నాయక్, అంబాల సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జనగామ, మార్చి 23 : ప్రజావాణి సమస్యలకు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా... కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హల్‌లో జిల్లా కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని... వారి సమస్యలని త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించా లన్నారు. ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 207 వినతులు వచ్చాయన్నారు. కొడకండ్ల గ్రామం, మండలానికి చెందిన బంగారు మల్లిఖార్జున్ ఇంత వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయలేదని, ప్రస్తుతం వృధ్యాప్య ఫించన్‌తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూరు మండలం, లింగంపల్లిలో నివాసం ఉంటున్న రమేష్ తన తండ్రి పేరున సర్వే నెంబర్ 343లో17 ఎకరాల 33 గుంటల భూమి కలదని, అందులో నుండి 15 ఎకరాల 39 గుంటల భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందని, మిగతా భూమిని మా తల్లిదండ్రుల వారసుడిగా అతని పేరు మీద మార్చి పట్టా ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్న పేట గ్రామానికి చెందిన బేతి మాధవి ఆమె భర్త మురళి మృతి చెందారని, తాను నిరుపేదనని... తనకి వితంతు ఫించన్ మంజూరు చేయగలరని కోరుతూ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు.



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 23 : జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ ప్రతి మాసింగ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 23 : సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజా వాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆ దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మ సమాజ్ పార్టీలోకి యువ నాయకుల చేరిక

**- ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి సుమన్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాటారం, మార్చి 23 : కాటారం మండలంలో ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి చిట్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పార్టీలో చేరారు. ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనాయకులు భూక్యా సుమన్ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, కనకం రఘు, యువకులు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీలో చేరిన భూక్యా సుమన్ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, కనకం రఘులు మాట్లాడుతూ డా.విశారదన్ మహారాజ్ నాయకత్వం చూసి భవిష్యత్‌లో బహుజన రాజ్యం విశారదన్ నాయకత్వంలో వస్తుందని, పార్టీ సిద్ధాంతాలను నచ్చి పార్టీలోకి వస్తున్నట్లు వారు తెలిపారు. పార్టీనీ బలోపేతానికి మావంతు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్, కాటారం మండల అధ్యక్షులు కోరళ్ల శ్యామ్, మండల సీనియర్ నాయకులు మంతెన రవీందర్, మండల కోశాధికారి చిర్ర శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు పంగ మహేష్, చిర్ర రాజేందర్, చిట్యాల ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాలక్ష్యం
సంపాదకీయం

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నా రన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా.రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుం టారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంత ర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయం కరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపి స్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్‌లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధిం చినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తు న్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్న వారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరి స్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

# మండుతున్న హోర్ముజ్ జలసంధి

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థను వణికిస్తున్న చమురు మంటలు

## వ్యూహాత్మక చదరంగంలో ట్రంప్ అంచనాలు తప్పాయా?
## ఇరాన్ సైనిక వ్యూహాన్ని అమెరికా తక్కువ అంచనా వేసిందా? -



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఇరాన్‌పై అమెరికా తీసుకున్న తాజా సైనిక-రాజకీయ చర్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కీలక మలుపును సూచిస్తున్నాయి. ప్రారంభ దశలో ఈ ఘర్షణను “త్వరగా ముగిసే పరిమిత యుద్ధం”గా భావించిన అమెరికా వ్యూహకర్తలు, ఇప్పుడు దీర్ఘకాలిక సంఘర్షణ, గ్లోబల్ ఆర్థిక ప్రభావాలు, మిత్ర దేశాలపై ఒత్తిడి వంటి అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో “అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?” అనే ప్రశ్నకు సమాధానం కోసం పూర్వాపరాలు, వ్యూహపరమైన అంచనాలు, ప్రస్తుత పరిస్థితులు అన్నీ విశ్లేషణకు వస్తాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విధానం “శక్తి ప్రదర్శన ద్వారా వేగవంతమైన ఫలితం” అనే సిద్ధాంతంపై ఆధార పడి ఉంది. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, 2026లో వ్యూహాత్మక మౌలిక వసతులపై లక్ష్యబద్ధ దాడులు, మరియు “మ్యాక్సిమమ్ ప్రెషర్” విధానం-కలిసి ఇరాన్‌ను బలహీన పరచి త్వ రగా వెనక్కి తగ్గిస్తుందని అమెరికా భావించింది. ట్రంప్ పలు సందర్భాల్లో ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని “తగ్గించాం, దాదాపు నిర్వీర్యం చేశాం” అని ప్రకటించడం కూడా ఈ అంచనాలకే సంకేతం.

కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ఇరాన్ ప్రత్యక్ష యుద్ధానికి మాత్రమే కాకుండా అసమాన యుద్ధ వ్యూహాలకు ప్రసిద్ధి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, గల్ఫ్ దేశాలపై పరోక్ష దాడులు, మిత్ర దేశాల ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యల ద్వారా అది ప్రతిస్పందించింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20% ఈ మార్గం ద్వారా జరుగుతుండటంతో, ఈ మార్గం మూసివేత ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది

అమెరికా మొదట భావించిన కీలక అంచనా... ఇరాన్ నాయకత్వంపై దాడి చేస్తే దేశం వెనక్కి తగ్గుతుందన్నది. కానీ ఇరాన్ రాజకీయ వ్యవస్థ వ్యక్తి ఆధారితమైనది కాదు; అది సిద్ధాంత ఆధారిత వ్యవస్థ. ఖమేని వంటి నాయకుడిని లేదా సైనిక నాయకులను లక్ష్యంగా చేసుకున్నా, వ్యవస్థ కొనసాగుతుంది. అంతేకాక, ఇరాన్‌లో “బాహ్య శత్రువు” భావన ప్రజలను ఒకే జెండా కింద చేర్చే సామర్థ్యం కలిగి ఉంది. అందువల్ల నాయకత్వంపై దాడులు దేశాన్ని బలహీన పరచడంలో కంటే ప్రతిఘటనను పెంచే అవకాశమే ఎక్కువ.



అమెరికా మరో పెద్ద పొరపాటు...ఈ ఘర్షణ కాల వ్యవధిపై చేసిన అంచనా. ప్రారంభంలో ఇది కొన్ని రోజులు లేదా వారాల్లో ముగిసే ఘర్షణగా భావించ బడింది. కానీ ఇది నాలుగు వారాలకు పైగా కొనసాగుతూ, మరింత తీవ్రతరమవుతోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, “త్వరగా ముగుస్తుంది'' అన్న భావన ఇప్పుడు పూర్తిగా చెదిరి పోయింది. దీర్ఘకాలిక యుద్ధం వైపు పరిస్థితి మళ్లింది.

చమురు ధరల విషయంలో కూడా అమెరికా అంచనాలు తప్పిపోయాయి. యుద్ధం ప్రారంభానికి ముందు బ్యారెల్‌కు సుమారు $70 ఉన్న చమురు ధరలు, ఇప్పుడు $100-$113 స్థాయికి చేరుకున్నాయి. ఇది కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడానికి దారితీసింది. ఈ సంక్షోభం 1970ల ఎనర్జీ షాక్‌లను తలపించే స్థాయికి చేరే ప్రమాదం ఉంది.

అమెరికా వ్యూహకర్తలు దీర్ఘకాలంలో చమురు ధరలు తగ్గుతాయని కూడా భావించారు. ఇరాన్ ప్రభావాన్ని తగ్గిస్తే “టెరర్ ప్రీమియం” తగ్గి ధరలు పడిపోతాయని వాదనలు వినిపించాయి. కానీ తక్షణ ప్రభావం పూర్తిగా వ్యతిరేకంగా వచ్చింది... మార్కెట్లలో అనిశ్చితి పెరిగి ధరలు మరింత పెరిగాయి.

మిత్ర దేశాల అంశంలో కూడా అమెరికా వ్యూహం చిక్కుల్లో పడింది. యూరప్ వంటి దేశాలు ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధార పడటంతో, ఈ సంక్షోభం వారికి తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. గ్యాస్ ధరలు రెట్టింపు కావడం, పరిశ్రమలపై ప్రభావం, వ్యవసాయ రంగంలో ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదల... కలిసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. అమెరికా మిత్ర దేశాలకు మరో సమస్య భద్రతా పరమైనది. ఇరాన్ స్పష్టంగా హెచ్చరించింది... అమెరికా మద్దతు ఇచ్చే దేశాలపై కూడా దాడులు చేస్తామని. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు,ఆయిల్ సదుపాయాలు లక్ష్యంగా మారే అవకాశం ఉం ది. దీని వల్ల మిత్ర దేశాలు “అమెరికా నిర్ణయాల భారం” మోయా ల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక ఆర్థికంగా కూడా అమెరికా తానే ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్ ధరలు పెరగడం, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి, వడ్డీ రేట్లపై ఒత్తిడి... కలిసి దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. అంతేకాక, దీర్ఘకాల యుద్ధం జరిగితే అమెరికా సైనిక ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది.

ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిన అంశం ఇక్కడ స్పష్టమవుతుంది. ఇరాన్ కేవలం ఒక దేశం మాత్రమే కాదు; అది ఒక ప్రాంతీయ ప్రభావ వ్యవస్థ. హిజ్బుల్లా, హూతీలు, షియా మిలీషి యాలు వంటి మిత్ర బలగాల ద్వారా పరోక్ష యుద్ధాన్ని కొనసాగించే సామర్థ్యం ఉంది. ఈ “మల్టీ-లేయర్డ్ వార్ స్ట్రాటజీ”ను అమెరికా పూర్తిగా అంచనా వేయలేక పోయింది.

ట్రంప్ ప్రభుత్వం మూడు ప్రధాన అంచనాల్లో పొరపాటు చేసింది. మొదటిది... త్వరగా ముగిసే యుద్ధం అనే అంచనా. రెండవది... నాయకత్వంపై దాడి చేస్తే ఇరాన్ వెనక్కి తగ్గుతుందనే భావన. మూడవది... చమురు ధరలు మరియు గ్లోబల్ మార్కెట్లపై ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయడం. ప్రస్తుత పరిస్థితి చూస్తే, ఇది పరిమిత యుద్ధం నుండి విస్తృత ప్రాంతీయ ఘర్షణగా మారే ప్రమాదం కనిపిస్తోంది. హోర్ముజ్ జలసంధి సమస్య పరిష్కారం కాకపోతే, చమురు సరఫరా మరింత క్షీణించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది.


అందువల్ల “అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?” అనే ప్రశ్నకు సమాధానం... అవును, వ్యూహాత్మకంగా కొన్ని కీలక అంశాల్లో తక్కువ అంచనా వేసింది అని చెప్పాలి. అయితే ఈ ఘర్షణ ఇంకా ముగియలేదు; తదుపరి పరిణామాలు అమెరికా వ్యూహం ఎంతవరకు మారుతుందో, ప్రపంచ శక్తి సమీకరణాలు ఎలా మారుతాయో నిర్ణయిస్తాయి.

వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్

# క్షయపై ఉన్న అపోహలను పారదోలాలి...

# క్షయ పట్ల అవగాహన అవసరం

## మార్చి 24... ప్రపంచ క్షయ దినోత్సవం




ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24 న నిర్వహిస్తారు. భయంకర మైన అంటు వ్యాధైన టీబీ (క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు 1000 మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 నుండి క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మ క్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటి సారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 120 సంవత్సరాలు కావస్తున్నాయి.

ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా 7 వేల ఏళ్ల క్రితమే మనుగడ సాగించినట్లు, అత్యంత ప్రాచీన క్షయ కేసు 7వేల ఏళ్ళ క్రితమే ఉన్నట్లు స్జెగెడ్ విశ్వ విద్యాలయానికి చెందిన పరిశోధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్ ట్రోఫిక్ పల్మనరీ ఆస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తు రికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణ హంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్థిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్థిపంజరాల్లో హెచ్‌పీవోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం ప్రపంచంలో మూడొంతుల మంది క్షయ వ్యాధిగ్రస్తులు భారతదేశంలోనే ఉన్నారు. టీబీ కారణంగా ఇండియాలో ఏటా 4,80,000 మరణాలు సంభవిస్తున్నాయి. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం క్షయ కారణంగా దేశంలో రోజుకి 1,300 మంది చనిపోతున్నారు.

గత 50 ఏళ్లుగా టీబీని నివారించేందుకు ఇండియా పోరాటం చేస్తున్నప్పటికీ అది అంతం కావడం లేదు. అందుకే ఇప్పటికీ దీన్ని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తున్నారు. క్షయ అనగానే దగ్గు గుర్తుకు రావడం సహజం, తద్వారా కేవలం ఊపిరి తిత్తులకు మాత్రమే క్షయ వ్యాధి కలుగుతుందని అనేకమంది భావిస్తుంటారు. కానీ క్షయ వ్యాధి అనేది, శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చు. చర్మం, గర్భాశయం మొదలైనవి. అదే విధంగా మెదడుకు కూడా క్షయవ్యాధి సోకుతుంది. తద్వారా మెదడులోని రక్తనాళాలు వాపునకు గురవడం జరుగుతుంది. దీనిని మెనింజైటిస్ క్షయ వ్యాధిగా కూడా పిలుస్తారు.

క్షయ రోగాన్ని ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణించే వారు. కానీ క్రమేపీ దాన్ని నిరోధించటం, నివారించటం మొదలైంది. మైకో బాక్టీరియం క్షయ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల మరియు నివారించగల వ్యాధి. ఊపిరి తిత్తుల టిబి దగ్గు, తుమ్ము లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండి వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది.

టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రి చెమటలు, ఆకలి లేకపోవడం లేదా 2 వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తిగా ఉచితం మరియు జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామర్ (ఎన్‌టిఇపి) చేత సమన్వయం చేయబడుతుంది. మెదడు క్షయ వ్యాధి కారకాలు ప్రధానశీగా...ఎక్కువ మద్యం సేవించడం, ఎయిడ్స్, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడం, డయాబెటిస్ మెల్లిటస్ (రక్తంలో చక్కర నిల్వలు అమాంతం పెరిగి పోవడం, ఇన్సులిన్ స్థాయిలు హీనంగా తగ్గిపోవడం) తదితరాలు కారకాలుగా ఉంటాయి.

సాధారణంగా ఎక్స్-రే, గళ్ళ పరీక్షలతో 60% నుంచి 70 శాతం కేసుల్లో టి.బి అని నిర్ధారించవచ్చు. వీటితో నిర్ధారణ కాకపోతే అప్పుడు సెరోలజీ, పీసీఆర్, మాంలో వంట్ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఇవేగాక అవసరాన్ని బట్టి సీటీస్కాన్, టోన్స్కాన్, బయాప్సీ వంటి పరీక్షలు చేయించాలి. మెదడు క్షయ వ్యాధిని తగ్గించుకునే చికిత్సలో ప్రధాన భాగం ఆహార ప్రణాళికలలో మార్పులు చేయడమే. శరీరంలో రోగ నిరోధక శక్తి తత్వాలు పెరిగే కొలదీ, రోగాన్ని ఎదుర్కొనే శక్తిని శరీరశీ పొందగలదు. కావున ఈ వ్యాధికి గురైన వారు తమ ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, మరియు ఆరోగ్యకర ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు డైటీషియన్ సలహా మేరకు తీసుకొనవలసి ఉంటుంది. తద్వారా త్వరగా కోలుకునే అవకాశశీ ఉన్నది.

మెనింజెటిస్ క్షయ వ్యాధి సమస్యలు అత్యంత జఠిలశీ గా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావొచ్చు. చికిత్సా సమయంలో ముఖ్యంగా పండ్లనే ఎక్కువ తీసుకొనవలసి ఉంటుంది. చికిత్స పూర్తయిన తర్వాత డాక్టర్ సలహా మేరకు పాలను కూడా తీసుకొనవచ్చు. పాలలో అత్యధిక మోతాదులో కాల్షియం నిల్వలు ఉంటాయి, కావున మెదడు క్షయ వ్యాధికి గురైన వారికి మంచి ఆహారంగా సూచించ బడుతుంది.

క్షయ వ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. క్షయ వ్యాధి గ్రస్తుడు దగ్గినపుడు, అతని ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బాక్టీరియా గాలిలో చేరి, దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు అతని ఊపిరితిత్తుల లోనికి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. కనుక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, ఇళ్లలో గాలి, వెలుతురు మొదలైనవి బాగా ఉండేలా చూసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడపడితే అక్కడ ఉమ్మేయ కూడదు. ఉమ్మి వేయడానికి మూత ఉన్న కప్పు ఉపయోగించాలి. మంచి పోషకాహారం తీసుకుని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప జేసుకోవాలి.

2025 నాటికి టిబిని అరికట్టడం లక్ష్యంగా చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు. దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్స ద్వారా నివారించవచ్చు. క్షయవ్యాధి చికిత్స, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య కేంద్రాలలోనే అందు బాటులో ఉన్నాయి. ప్రస్తుతం రివైజ్డ్ టి.బి. కంట్రోలు ప్రోగ్రాంను ప్రభుత్వం అమలు పరుస్తోంది. క్రమం తప్పకుండా పూర్తి మోతాదులో మందులు వేసుకున్నట్టయితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసు కోవచ్చు. క్షయరోగి క్రమం తప్పకుండా, ఆపకుండా కనీసం ఆరునెలలపాటు మందులు వేసుకొనవలసి ఉంటుంది. కొంతమంది రోగులకు ఒక సంవత్సరం పాటు మందులు ఇవ్వవలసి ఉంటుంది. వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సలహా మేరకు మాత్రమే మందులు వేసుకొనడం ఆపివేయాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా విప్లవ వీరులకు ఘన నివాళులు

## - యువతకు పోరాట స్ఫూర్తి అవసరం
## - ఏ.ఐ.ఎఫ్.టి.యు. నాయకులు చంద్రగిరి శంకర్ పిలుపు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఏ.ఐ.ఎఫ్.టి.యు. నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల అమరత్వాన్ని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించడం యువత బాధ్యత అని పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రాంతాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం పెంచేలా సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా చేపడుతున్న యుద్ధ చర్యలను ఖండిస్తూ, అమెరికా--ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తోందని ఆయన విమర్శించారు. యుద్ధాల కారణంగా చమురు సంక్షోభం ఏర్పడి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యుద్ధాలను తక్షణమే నిలిపివేసి ప్రపంచంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరారు. అదేవిధంగా, యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు. భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన వీరుల ఆశయాలను సాధించేందుకు కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.బి.ఎల్.కె.ఎస్. నాయకులు శివదర్శన్, మల్లేశం, శంకర్, రంగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# దత్తత ఉత్తర్వులు అందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 23 : పిల్లలు లేని దంపతులకు చట్టబద్ధ దత్తత ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా చేతుల మీదుగా దత్తత ఉత్తర్వులు అందజేశారు. మేడ్చల్‌కు చెందిన దంపతులకు, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో దంపతులకు పిల్లలను చట్టబద్ధంగా దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధ ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించవచ్చని సూచించారు. దత్తత ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని తెలిపారు. దత్తత తీసుకోవాలనుకునే దంపతులు పూర్తి సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి, శిశు గృహ ఇంచార్జ్ అపూర్వ, జె.తిరుపతి, మునిగంటి రాజ్ కుమార్, సాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కలెక్టర్-శ్రీరామ నవమి ఉత్సవాలపై సమీక్ష, పరిశీలన



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాచలం, మార్చి 23 : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి తమ విధులకు నియమించిన సిబ్బందిని వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవము జరుగు మిథిలా స్టేడియంలో వివిధ సెక్టార్ల విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి మీకు కేటాయించబడిన సెక్టార్లను పరిశీలించుకొని మీయొక్క సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా భక్తులు, వీఐపీలు, వీవీఐపీలకు బసచేసే గెస్ట్ హౌస్ లకు నియమించబడ్డ సెక్టరల్ ఆఫీసర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సక్రమంగా ఉన్నది లేనిది ముందుగానే చూసుకొవాలని, కళ్యాణం పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ప్రముఖులతో పాటు భక్తులు కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా 27వ తేదీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,28 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, లైజన్ ఆఫీసర్ల పర్యవేక్షణ చాలా పగడ్బందీగా ఉండాలని, సెక్టరల్ అధికారులు మీ సిబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలని తెలుపుతూ, శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న సిబ్బందికి సబ్ కలెక్టర్ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, డిఆర్డిఓ విద్యాచందన, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు,పెండింగ్ ఫైళ్ళను తక్షణమే పరిష్కరించాలి

## - అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ పాటించే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి
## - షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులు,
## - వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి
## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మార్చి 23 : కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికా రులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ స్వయంగా గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తరంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి లో వచ్చిన 146 దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : భద్రాచలంలో ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 28న నిర్వహించనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు ఈనెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రత్యేక పాసులు జారీ చేసి, రద్దీ తగ్గించే విధంగా పరిమిత సంఖ్యలోనే వ్యక్తులను అనుమతించాలని ఆదేశించారు. దేవాలయ స్థానాచారులతో చర్చించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిమిషా-నిమిషం ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి దైవ దర్శనం అనంతరం భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసి, తదనంతరం మిథిలా స్టేడియంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు . మిథిలా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిఐపీలు, వీఐపీలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, వారికి ప్రత్యేక లైజనింగ్ అధికారులను నియమించాలని సూచించారు. కళ్యాణ అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు లంచ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం కళ్యాణం అనంతరం తలంబ్రాలు కోసం భక్తులు కళ్యాణ మండపంపైకి రావడానికి ప్రయత్నించే పరిస్థితులు ఉండటం గమనించి, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూముల వివరాలు, దేవస్థానంలో ఉన్న సమస్యలు, భద్రాచలం పట్టణానికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తి సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం, ఆలయ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే కార్యక్రమాలు కావున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. మిథిలా స్టేడియం, ఆలయ పరిసర ప్రాంతాల్లో జనసమ్మర్థాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడింగ్, క్యూలైన్లు, ప్రత్యేక ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని, పోలీసు శాఖతో సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వివిఐపీలు, వీఐపీలకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రత్యేక బృందాలను నియమిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖలన్ని తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, కార్యక్రమాలన్నింటినీ సమయానికి పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, దేవస్థాన ఈఈ రవీందర్, తహసిల్దార్ వెంకటరమణ, పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# భగత్ సింగ్‌కు భారత్ రత్న ప్రకటించాలి

## - ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్
## - 95వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘన నివాళులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : అమర వీరులు భగత్ సింగ్, శివరాం రాజగురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వంటి విప్లవ వీరుల త్యాగాలు లేకుండా భారత స్వాతంత్ర పోరాట చరిత్ర అసంపూర్ణమని పేర్కొన్నారు. ఉరితాడును ధైర్యంగా ఎదుర్కొని దేశానికి అంకితమైన వారి జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య జ్వాలను మనసులో నింపుకుని దేశ విముక్తి కోసం పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని గుర్తుచేశారు. 1929లో ఢిల్లీలోని కేంద్ర శాసనసభపై బాటకేశ్వర దత్ తో కలిసి బాంబులు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాలతో బ్రిటీష్ పాలనకు సవాలు విసిరిన సంఘటనను ప్రస్తావించారు. "భగత్ సింగ్ ధైర్యానికి ప్రతీక. ఆయన ఆలోచనలు, త్యాగం కోట్లాది భారతీయుల గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నాయి" అని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఈ మహనీయులకు గౌరవంగా భగత్ సింగ్‌కు భారత్ రత్న ప్రకటించాలని, ఆయన చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేటి యువత, విద్యార్థులు సామాజిక అన్యాయాలు, విద్యా రంగంలో కాషాయకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతుల పవన్, జడల రాజేశ్వరి, ఆరబోయిన వెంకటేష్, తిరుపతి, గడ్డం స్వరూప, బన్నీ, జంపాల పవన్, శ్రీనివాస్, రావుల శివ తదితర ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కన్నీరు పెడుతున్న కందుకూరు రైతులు...కన్నెత్తి చూడని పాలకులు !

## - మొక్కజొన్న పంట నేలమట్టం..కోతకు ముందే కోలుకోలేని దెబ్బ
## - ఎకరానికి 50 వేల పెట్టుబడి గంగపాలు.. అధికారుల తీరుపై రైతుల నిప్పులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


సత్తుపల్లి, మార్చి 23 : అన్నదాతను అరిష్టం వెంటాడుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట, చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో కుదేలైంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో ప్రకృతి సృష్టించిన బీభత్సానికి సుమారు 100 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. మరో పది రోజుల్లో కోత కోసి, కళ్ళాలు నింపుకోవాలని ఆశపడ్డ రైతులకు తీరని శోకం మిగిలింది. భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి మొక్కజొన్న కంకులు నేలపాలవ్వడంతో రైతు గుండె చెరువవుతోంది.

**పెట్టుబడులు ఆవిరి.. అప్పులే మిగిలాయి!...?**

ఎకరానికి దాదాపు రూ. 50 వేల వరకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు పంటంతా నాశనం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. "ఆరు నెలల శ్రమ ఒక్క రాత్రిలో గంగలో కలిసింది.. గిట్టుబాటు ధర లేక ఇప్పటికే సతమతమవుతుంటే, ఇప్పుడు ఈ విపత్తు మా ప్రాణాల మీదకు తెచ్చింది" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు!...?**

పంట ఇంతలా దెబ్బతిన్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించాల్సిన వ్యవసాయ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రైతులు లక్షల్లో నష్టపోయి రోడ్డున పడితే, ఏసీ గదులకే పరిమితమైన అధికారుల నిర్లక్ష్యంపై బాధితులు నిప్పులు చెరుగుతున్నారు. తక్షణమే నష్టాన్ని అంచనా వేసి, పరిహారం అందించకపోతే ఆందోళన బాట పడతామని బాధితరైతులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని ఆదుకోకపోతే అన్నదాతకు ఆత్మహత్యలే శరణ్యమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# శ్రీ రామ నవమి ఉత్సవాల్లో వైద్య ఆరోగ్య శాఖ సేవలు-సమీక్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాల యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డి.సి.హెచ్.ఎస్ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన ప్రోగ్రామ్ ఆఫీసర్లను పరిచయం చేశారు. ఈ నెల27వ తేదీ న జరగనున్న శ్రీరామనవమి పండుగ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. పండుగ సందర్భంగా ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ (ప్రథమ చికిత్స) కేంద్రాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జిజిహెచ్ ఆర్ ఎంఓ డాక్టర్ సత్య చైతన్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయి కళ్యాణ్, ఎన్.డాక్టర్ చైతన్య, డాక్టర్ రాకేష్, పిఓసిహెచ్ఐ డాక్టర్ ప్రతాప్, ఐడిఎస్పి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్ సిడి డాక్టర్ మధువరన్, డాక్టర్ హరీష్, ప్రోగ్రాం ఆఫీసర్ పిసిపిఎన్డిటి, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డాక్టర్ రాందాస్ పాల్గొన్నారు.

# నేడే కలెక్టరేట్ వద్ద టీపిటిఎఫ్ నిరసన ప్రదర్శన

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)



టేకులపల్లి, మార్చి 23 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో పాటు ఉపాధ్యాయుల ఇతర ఆరు డిమాండ్ల సాధన కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం(ఐడిఓసి)ఎదుట మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబోయే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు. ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో సోమవారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అధికార పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా,రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు కనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని,2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, టీచర్ల పెండింగ్ బిల్లులు,పెండింగ్ డీఏలు విడుదల చేయాలని,విద్యా రంగంలో కాంట్రాక్ట్ సంస్థలు ప్రకటించిన ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేయాలని,వారికి కనీస టైం స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్స్,గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని సిఆర్టి లకు,రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు టి.రామారావు, కె.ఎర్రయ్య, బి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, కె.బిక్షమయ్య, ఎం.రాంబాబు, కె.రమేష్, బి.శ్రీవాణి, జానయ్య పాల్గొన్నారు.

# భద్రాద్రి కలెక్టరేట్ ముందు ఆదివాసీల ఆవేదన...

**- వర్షాన్ని తట్టుకుని ఎనిమిది రోజులుగా 500 మంది కుటుంబాలతో దీక్ష**
**- కలెక్టరేట్ ముందే మకాం, వంట నిద్ర, అన్న పానీయాలు అన్ని అక్కడే**
**- స్పందన లేని యంత్రాంగం- పత్తా లేని ప్రజా ప్రతినిధులు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : "ఏం పాపం చేసింది రామన్నగూడెం...?" అనే ప్రశ్న ప్రతి మనసును కలచివేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సుమారు 500 మంది ఆదివాసీలు, తమ జీవితాల కోసం, తమ హక్కుల కోసం సోమవారం నాటికి ఎనిమిది రోజులుగా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇది కేవలం ఒక ఆందోళన కాదు...ఇది బతుకుబండిని లాగుతున్న కుటుంబాల గాథ. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు-ఇలా కుటుంబం మొత్తం కలసి కలెక్టరేట్ ముందే మకాం వేసింది. వర్షం కురుస్తున్నా...నేల తడిసినా...గాలి గట్టిగా వీచినా...వారి సంకల్పం మాత్రం కదలలేదు. అక్కడే వంట చేసుకుంటూ, అదే ప్రదేశంలో నిద్రిస్తూ, రోజులు గడుపుతున్నారు. ఆకాశమే పైకప్పుగా మారిన ఆ జీవితం, వారి నిరాశ్రయ స్థితిని స్పష్టంగా చూపిస్తోంది. ఈ దీక్షలో మహిళలే 90 శాతం ఉండటం గమనార్హం. వారి కళ్లలో కనిపిస్తున్నది కోపం కాదు... బాధ. తమ పిల్లల భవిష్యత్తు కోసం, తమ భూమి కోసం పోరాడే తల్లుల ఆవేదన అది. చిన్న పిల్లలు వర్షంలో తడుస్తూ, తినడానికి తిండి కోసం ఎదురు చూస్తూ ఉండటం చూసే ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తోంది. అయితే, ఈ మానవీయ సంక్షోభం మధ్య ప్రభుత్వ యంత్రాంగం స్పందన మాత్రం కనిపించడం లేదు. పిల్లాపాపలతో కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ లోనే మకాం వేసి, భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, వర్షంలోనే తడుస్తూ, లెక్కచేయకుండా తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడే వంట చేసుకుంటున్నారు. అక్కడే పడుకుంటున్నారు. చిన్న పిల్లలతో అక్కడే ఉంటూ తమ పోరాటాన్ని వినూత్నంగా సాగిస్తున్నారు. కానీ ఈ ఆదివాసీల గోడును వినిపించుకునే నాథులే కరువయ్యారు. అశ్వరావుపేట నియోజకవర్గం చెందిన ఎమ్మెల్యే ఆదినారాయణకు ఈ సమస్య గురించి తెలిసినప్పటికీ ఆయన పట్టించుకోవడం లేదు. వారిని పలుకరించిన పరిస్థితి లేదు. మాజీ ఎమ్మెల్యే సైతం ఇదే వైఖరి అనే ఆరోపణలు వస్తున్నాయి. ఎనిమిది రోజులుగా ఈ పోరాటం కొనసాగుతున్నా, ఒక సానుభూతి మాట కూడా అందని పరిస్థితి బాధాకరం. ఈ పోరాటానికి సారధ్యం వహిస్తున్న రామన్నగూడెం సర్పంచ్ మడకం నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధికార యంత్రంగానికి అన్నీ తెలిసి కూడా సమస్య పరిష్కారానికి ముందుకు రావటం లేదని, స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడ విన్నవించుకున్నప్పటికీ, సమస్యను పరిష్కరించేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకుని, తమను సంతృప్తి పరిచే విధంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం లేదని ఆరోపించారు. రెవెన్యూ శాఖ ద్వారా భూమిలేని గిరిజనులకు ఇచ్చిన పట్టాల భూములను అటవీ శాఖ అడ్డుకుంటోందని తెలిపారు. సంయుక్త సర్వేలో కూడా ఆ భూములు అటవీ శాఖ ఆధీనంలో ఉన్నట్లునిర్ధారణ అయినప్పటికీ, ఇప్పటికీ ఆదివాసీలకు అందజేయడంలోఆలస్యం జరుగుతుందని ఆయన వాపోయారు. ఇతర ప్రాంతాల్లో పోడు భూములకు కూడా పట్టాలు ఇచ్చిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఇప్పటికే అధికారికంగా కేటాయించిన భూములను ఇవ్వకుండా అడ్డుకోవడం అన్యాయం కాదా?అనేప్రశ్నను ఆదివాసీలు లేవనెత్తుతున్నారు."మా భూములుమాకు ఇవ్వండి...మాపిల్లల భవిష్యత్తు కాపాడండి." అనే వారి వినతి ఇప్పటికీ అధికారుల చెవులకు చేరకపోవడం విచారకరం. వారి పోరాటం కేవలం భూమి కోసం కాదు... అది గౌరవంతో బతికే హక్కు కోసం. వర్షంలో తడుస్తూ, ఆకలితో బాధపడుతూ, ఆశతో ఎదురు చూస్తున్న ఆ 500 మంది ఆదివాసీలకు న్యాయం ఎప్పుడోస్తుందో...వారి కళ్లలోని ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారో కాలమే నిర్ణయించాలి.

# రైతులకు అన్యాయం జరిగితే సహించం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ**

**- ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల్లో కందులు, పత్తి సేకరణపై ఆకస్మిక తనిఖీ**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పత్తి, కందుల కొనుగోలు కేంద్రాలను ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ సోమవారం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను పరిశీలించేందుకు ఆకస్మికంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కయ్య, మారుతి పటేల్, మొర్లే విశ్వనాథ్ తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కందుల కేంద్రాల వద్ద పత్తి, కందుల తూకాలను తేమ శాతం గుర్తింపు ప్రక్రియను ఆమె నిశితంగా పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న ధరలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగ మాట్లాడుతూ "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర దక్కేలా చూడటమే మా లక్ష్యం అన్నారు. ముఖ్యంగా కందుల కొను గోలులో ప్రైవేట్ వ్యాపారులు నాణ్యత సాకుతో గానీ, తేమ శాతం పేరుతో గానీ రైతులకు తక్కువ ధర ఇచ్చి నష్టపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రతి తూకం పారదర్శకంగా జరగాలని,తూకంలో మోసాలకు పాల్పడితే సంబంధిత మిల్లు యజమానుల లైసెన్సులు రద్దు చేస్తామని, రైతులకు అవసరమైన తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కేంద్రాల వద్ద కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు కూడా దళారులను నమ్మి మోసపోకుండా, నిబంధనల ప్రకారం తమ పంటను ఆరబోసి కేంద్రాలకు తీసుకురావాలి" అని సూచించారు. ప్రస్తుతం కందుల మద్దతు ధర క్వింటాల్‌కు ?8,000 గా ఉన్నందున, రైతులు ఆ ధరకు తగ్గకుండా విక్రయించుకోవాలని ఆమె కోరారు. అనంతరం కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను తనిఖీ చేసి, రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.



# సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా తెలంగాణ బడ్జెట్

**బాలూరి గోవర్ధన్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆదిలాబాద్, మార్చి 22 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో సంక్షేమం మరియు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం కల్పించిందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" కోసం రూ.5,000 కోట్లు కేటాయించడం అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత భీమా పథకం ప్రవేశపెట్టడం ద్వారా పేదలకు భరోసా కల్పించిందని వివరించారు. యువత ఉపాధి అవకాశాల విస్తరణలో భాగంగా ఐటీఐ విద్యార్థులకు నెలకు రూ.2,000 స్టైఫండ్ అందించనున్నట్లు తెలిపారు. అదనంగా, ఏటీసీ సెంటర్లలో టాటా సంస్థతో భాగస్వామ్యంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆదిలాబాద్, ఉట్నూర్ ప్రాంతాల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. సాత్నాల ప్రాజెక్టుకు రూ.1 కోటి, మత్తడి వాగు ప్రాజెక్టుకు రూ.4.62 కోట్లు కేటాయించగా, ముఖ్యంగా సిఆర్ఆర్ చనాక-కొరట బ్యారేజ్ పనుల కోసం రూ.177.54 కోట్లు మంజూరు చేయడం గమనార్హమన్నారు. ఇందులో రూ.90 కోట్లు భూసేకరణకు, రూ.87 కోట్లు నిర్మాణ పనులకు కేటాయించినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముందని వివరించారు.మొత్తంగా ఈ బడ్జెట్ సంక్షేమం--అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యం ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండి దేవదాస్ చారి, జనరల్ సెక్రటరీ గౌలి సంజయ్ కుమార్, కార్యదర్శి సిరాజ్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రవి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, సీనియర్ నాయకులు మొయిన్, ఇర్షాద్, రాజ్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి జన్ ఆక్రోశ్ ర్యాలిని విజయవంతం చేయండి

**సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో పిలుపు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 23: నేడు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సీపీఐ(ఎం) నిర్వహించే 'జన్ ఆక్రోశ్' ర్యాలీని విజయవంతం చేయాలని పొలిట్‌బ్యూరో పిలుపునిచ్చింది. ఉత్తరభారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ జరిగిన జన్ ఆక్రోశ్ జాతాల ముగింపు సందర్భంగా ఈ భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. ఫిబ్రవరి 27 నుంచి ఈ నెల 20 మధ్య 33 జాతాలు జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్తాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో మొత్తం 213 రోజుల పాటు పర్యటించాయని వివరించింది. ఈ సందర్భంగా 1000కి పైగా బహిరంగ సభలు జరగ్గా, సుమారు లక్షా యాభై మంది ప్రజల హాజరైనట్టు పొలిట్‌బ్యూరో వెల్లడించింది. అలాగే దాదాపు 35 వేల పుస్తకాలు అమ్ముడు కాగా, పది లక్షల కరపత్రాలు పంపిణీ చేసినట్టు వివరించింది. జాతాలతో పాటు సాంస్కృతిక బృందాలు కూడా పర్యటించి, జాతాల సమయంలో లేవనెత్తిన సమస్యలను హైలైట్ చేస్తూ వీధి నాటకాలు, పాటలను ప్రదర్శించినట్టు పేర్కొంది. నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని, వీబీ- జీఆర్‌ఏఎంజీని రద్దు చేయాలని, విద్యుత్ చట్టాన్ని, విత్తన బిల్లును సవరించవద్దని, భారత్- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జన్ ఆక్రోశ్ జాతాలు, ర్యాలీని నిర్వహిస్తున్నట్టు పొలిట్‌బ్యూరో వివరించింది. ఈ జాతాల సందర్భంగా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వపు విధానాలతో ప్రజలు పడుతున్న కష్టాల తీవ్రత మరోసారి వెలుగులోకి వచ్చిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడుల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. వంటగ్యాస్, ఇంధన ధరల పెరుగుదల, గ్యాస్ సిలిండర్ల కొరత, పెరుగుతున్న ఆహార ధరలు, వ్యాపార సంస్థలు, వ్యాపారాలు పూర్తిగా లేదా పాక్షికంగా మూతపడటం వంటి సమస్యలు ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించింది. ఈ కష్టాలపై ర్యాలీ గళం వినిపిస్తుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. షహీది దివస్ జరిగిన మరుసటి రోజునే నిర్వహించనున్న ఈ ర్యాలీ కోసం ఉత్తరభారత తదేశం నలుమూలల నుంచి ప్రజలను సమీకరిస్తున్నామనీ, ఈ ర్యాలీని ఉద్దేశించి సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ప్రసంగిస్తారని, కార్యాచరణకు పిలుపునిస్తారని వివరించింది.

# హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ - 14 రోజుల రిమాండ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల మార్చి 22 : పట్టణంలోని కాలేజీ రోడ్డులో ఇటీవల చోటుచేసుకున్న హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, మార్చి 19, 2026న దీపక్ (35) అనే యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం రేపింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న భీమిని సంజీవ్ (28), పల్లంగూడ గ్రామం, కాసిపేట మండలం నివాసి, అలాగే సీడం దీపక్ (37), ఆహెరి, మహారాష్ట్ర నివాసిని ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులవద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరంనిందితులను మంచిర్యాల కోర్టులో హాజరు పరచగా, కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఈ కేసు విషయంలో స్థానికుల సహకారం కూడా కీలకంగా మారిందని, నిందితులను పట్టుకోవడంలో దోహదపడినట్లు పేర్కొన్నారు.

# చికిత్స పొందుతున్న నవజాత శిశువును పరిశీలించిన ఎస్పీ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23 : సీతానగర్ సమీపంలోని వల్ల కొండ గ్రామ పరిసర ప్రాంతాలలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే జన్మించిన నవజాత ఆడ శిశువును వదిలి వెళ్లడంతో గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్ ఐ వెంటనే స్పందించి డి సి పి ఓ మహేష్ సమన్వయంతో శిశువును రక్షించి ఆశ్రయం కల్పించారు. శిశువును వెంటనే కాగజ్ నగర్ లోని పిల్లల వైద్య నిపుణుల ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆసిఫాబాద్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించి 2 రోజుల పాటు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్. పి. నితికా పంత్ ఆసుపత్రిని సందర్శించి శిశువు ఆరోగ్యం పరిస్థితి, అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారితో కలిసి శిశువు పరిస్థితిని సమీక్షించి సంరక్షణ చర్యలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని శిశు గృహానికి తరలించారు. శిశువుకు అవసరమైన రక్షణ, సంరక్షణ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని, ప్రస్తుత చట్టాలు, కారా మార్గదర్శకాల ప్రకారం భవిష్యత్తులో శిశువును చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. శిశువు విషయంలో తక్షణమే స్పందించి రక్షించిన పోలీస్, సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ సమితి అధికారులను ప్రజలు అభినందించారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అరిగెల



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ కె హరితను సోమవారం భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మారుమూల ఆదివాసి గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని,మాణిక్ గూడ గ్రామ సమీపంలో అడ ప్రాజెక్ట్ కుడి కాలువ కృంగి పోవడంతో గ్రామంలోని కొన్ని గృహ నివాసాల కు ప్రమాదం పొంచి ఉం దని,అప్పపల్లి వాగు వంతెన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ నికిత పంత్, అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ ను సైతం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి దిగుబడులు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళాను ప్రారంభించి వివిధ వ్యవసాయ స్టాళ్లను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక పద్ధతులు, నీటి సంరక్షణ, యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. పంట మార్పిడి, మిశ్రమ పంటలు, పశుసంవర్ధక రంగంతో అనుసంధానం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలు, కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్ర రావు, బుచ్చిబాబు, బోడా మంగీలాల్, శాస్త్రవేత్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 23 : పదో తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్, సెయింట్ మేరీస్, పీఎం శ్రీ పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత వంటి సౌకర్యాలపై ఆరా తీసిన ఆయన, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు, సెక్షన్ 163 అమలు పై సమీక్షించి, అనవసర గుంపులను నివారించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో 100 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు తెలిపారు.



# లిటిల్ ఛాంప్స్ ఒలంపియాడ్ లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మార్చి 23 : లిటిల్ ఛాంప్స్ ఎడ్యుకేషన్ అకాడమీ వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి టాలెంట్ స్కూల్ ఆరవ తరగతి విద్యార్థి షేక్ హనీఫ, ఏడవ తరగతి విద్యార్థి నక్క జోష్ విత్ చరణ్, 8వ తరగతి విద్యార్థి షేక్ ఆస్పియా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం బహుమతిగా అందుకున్నారు అదేవిధంగా సైన్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్లో సావర్కర్, హాసిని, ఆస్పియా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్,ప్రశంసా పత్రం అందుకున్నారు. మ్యాథ్స్ ఒలంపియాడ్ లో ఆరవ తరగతి విద్యార్థి షీమా, సావర్కర్, ఏడవ తరగతి విద్యార్థి జోషిత ఉమాశ్రీ, 8వ తరగతి విద్యార్థి షేక్ ఆసిఫియా రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందుకుంది. ఒలంపియాడ్ ఎగ్జామ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వందమంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగిందనీ,విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ , స్కూల్ ఇంచార్జ్ శంకర్ లు సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థిలు పాల్గొన్నారు.



# టేకులపల్లి సంత వేలం పాట రూ.13.50 లక్షలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, మార్చి 23 : భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని సంత వేలంపాట సోమవారం గోల్య తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఈ వేలం పాటలో సంతను 13 లక్షల 50 వేల రూపాయలకు మూడు గణేష్ దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఈ సంత 11 లక్షల 60 వేల రూపాయలు పోగా, 1,90,000 అదనంగా ఈ సంవత్సరం సంతకు ఆదాయం వచ్చింది. ప్రతి సంవత్సరం సంతాదాయం పెరుగుతున్నప్పటికీ సంతలో వ్యాపారుల కోసం ఏ విధమైన సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతి శనివారం ఈ సంత టేకులపల్లి కేంద్రంలోని కోదండ రామాలయం వద్ద జరుగుతుంది. ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన ఈ సంత నిర్వహణ జరుగుతుండడం వలన వాహనదారులకు,సంతకు వచ్చే వ్యాపారులకు, ప్రజలకు, ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సంతకు ఉన్నటువంటి అన్ని సమస్యలను పరిష్కరించి, కనీస సౌకర్యాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తామని టేకులపల్లి, గోల్యా తండ పంచాయతీల సర్పంచులు పేర్కొన్నారు.



## మేయర్ ను కలిసిన సింగరేణి వైద్యాధికారుల బృందం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటీ (గోదావరిఖని), మార్చి 23 : సింగరేణి వైద్యాధికారుల బృందం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని కలిసి అభినందనలు తెలిపింది. సోమవారం సింగరేణి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బాల కోటయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ కుమార్, రెనే హాస్పిటల్ అధినేత బంగారి స్వామి తదితరులు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి విచ్చేసి మేయర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీలో ఉచిత దుస్తుల పంపిణీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కాటారం మార్చి 23 : మండలంలోని గుండ్రాత్‌పల్లి లోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ తోటపెల్లి సావిత్రి ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్ తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడి కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తా యని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లే అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎనగంటి స్నేహలత, వార్డు మెంబర్లు రజిత, వివో సంధ్య, సీఏ భవాని, శ్రీనివాస్, సంతోషం దేవేందర్ రెడ్డి, మహేందర్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆయా పోచక్క తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాల్లోకి డబ్బులు... మూడు రోజులే ఛాన్స్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, మార్చి 23 : రైతు భరోసా పథకం డబ్బులు పొందాలంటే ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు కొత్తగా పట్టాదారు పాసుబుక్ పొందిన రైతులు ఇప్పటివరకు పొందని వారు బ్యాంకు వివరాలు నమోదు చేయని వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. అప్లికేషన్ ఫామ్‌తో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, మొబైల్‌నెంబర్ వివరాలతో దరఖాస్తు సమర్పించాలని పూర్తి వివరాలకు ఏఈఓలను సంప్రదించాలని కోరారు.



## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం...

**- యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బాపు యాదవ్**

**- ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాటారం, మార్చి 23 : యువతకు స్ఫూర్తి ప్రదాత, విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాలను నేటికీ సజీవంగా ఉన్నాయని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల కోసం యువత ముందుకు రావాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ అన్నారు. సోమవారం కాటారం మండలంలో జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బాపు యాదవ్ మాట్లాడుతూ భగత్ సింగ్ చూపిన మార్గంలో నడుస్తూ, అణచివేతకు వ్యతిరేకంగా అన్యాయానికి ఎదురు నిలుస్తూ, దేశయువతను చైతన్య పరిచే ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహి ళా నాయకురాలు సాలినేని రాజమణి, నాయకులు పంచిక మల్లేష్ యాదవ్, బోయిని రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుగుణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భూపాలపల్లి, మార్చి 23 : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బొడ్డు స్మరణ పాల్గొని నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ, దేశ పౌరులందరూ భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహోన్నత యోధుడని, కేవలం 23 ఏళ్ల వయసులోనే ఉరితాడును సైతం ధైర్యంగా ఎదుర్కొని దేశభక్తికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆయన త్యాగం, దేశప్రేమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఆర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, మార్చి 23 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తో కలిసి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (53) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ-10, ఇతర శాఖలకు-43, మొత్తం 53 దరఖస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు రుణాలు

**- రూరల్ నుండి అర్బన్‌కు బదలాయింపు**

**- ప్రారంభం కానున్న రుణాలు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 23: కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో డ్వాక్రా (ఐకెపి) మహిళా సంఘాలకు త్వరలో రుణాలను అందించనున్నారు. జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత రాజంపేట మేజర్ గ్రామపంచాయతీ నుండి విడిపోయి మున్సిపాలిటీగా మారింది. అప్పటి నుండి మహిళా సంఘాలకు రుణాలు నిలిచిపోవడంతో ఎంతోమంది మహిళలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటు కావడంతో జిల్లా కేంద్రంలో రూరల్‌లో ఉన్న మహిళ సంఘాల వివరాలు సేర్పు నుండి మెప్మా పరిధిలోకి వచ్చినప్పటికీ రూరల్ ఆప్షన్ ఉన్నచోట అర్బన్ అని ఆప్షన్ కంప్యూటర్‌లో లేక పోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. జిల్లా కేంద్రంలో 274 మహిళా సంఘాల గ్రూపులు ఉండగా, 2784 మంది సభ్యులు ఉన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ఏడాది నుండి మహిళా సంఘాలకు రుణాలు లేక మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎంతోమంది మహిళలు సంఘాల్లో సభ్యురాలుగా ఉంటూ రుణాలను పొంది కిరాణా వ్యాపారాలు, టైలరింగ్, కూరగాయల విక్రయ కేంద్రాలు, కర్రీ పాయింట్, వంటల తయారీ రకరకాలుగా వ్యాపారాలు చేస్తూ కుటుంబంలో చేదోడువాదుడుగా నిలుస్తున్నారు. క్రమం తప్పకుండా పొదుపు జమచేస్తూ సంఘాల్లో ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా చిన్న మొత్తంలో తీసుకున్న రుణాలను ఆయా సంఘాలు సక్రమంగా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే పెద్ద మొత్తంలో సైతం రుణాలు వస్తాయి. మొత్తానికి ఇటీవలనే మెప్మాలో మహిళా సంఘాలకు రుణాలను ఇచ్చేందుకు ఆప్షన్ రావడంతో సంబంధిత అధికారులు మహిళా సంఘాలకు రుణాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

### రుణాలు ఇచ్చేందుకు ఆప్షన్ వచ్చింది

**మెప్మా టిఎంసి అరుణ**

ఇన్ని రోజులుగా అర్బన్ అనే ఆప్షన్ లేకపోవడంతో రుణాలు ఇవ్వలేదు. ఇటీవలనే లాగిన్ ఆప్షన్ వచ్చింది. త్వరలోనే మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.




## స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి

**- మేర యువ భారత్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 23 : స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని మేర యువ భారత్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మెదక్ పట్టణంలో షహీద్ దివాస్ సందర్భంగా షహీద్ దివస్ పాదయాత్ర "నా భారతం, నా బాధ్యత" అంటూ విద్యార్థులు యువతతో సోమవారం పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా మైభారత్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ వంటి యువ స్వాతంత్ర్య సమరయోధుల అత్యున్నత త్యాగాలకు నివాళులర్పించడం జరిగిందని తెలిపారు. షహీద్ దివస్ సందర్భంగా, మై భారత్ సంస్థ దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో పాదయాత్రను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగానే మెదక్ పట్టణములో షహీద్ దివస్ పాదయాత్ర నిర్వహించడం జరిగింది "నా భారతం,నా బాధ్యత" అనే నినాదంతో సాగే ఈయాత్ర, అమరవీరుల స్మరణను కార్యాచరణగా మార్చాలని, దేశ నిర్మాణం, పౌర బాధ్యత, సామాజిక అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ పేర్కొన్నారు. మెదక్ పట్టణ సీఐ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిసలు కావొద్దు మద్యపానానికి మత్తుకు దూరంగా ఉండాలని దేశభక్తి పెంచుకుని విద్యలో క్రీడల్లో రాణించాలి అని ప్రతి యువత స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని తీసుకొని దేశంకోసం ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్ప భరత్ కుమార్,పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షుడు సతీష్, బాబ్లూ,ఉదయ్,ప్రశాంత్,సన్నీ భరత్ సింగ్,హరిహరన్ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

**- బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


మెదక్, మార్చి 23 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత వనదుర్గా మాత సన్నిధిలో సోమవారం రోజు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కమిటీ నాయకులు ఏడుపాయల వన దుర్గమాత సన్నిధిలో అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకొని ఆలయ గోపుర సమీపంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించామన్నారు. ఇన్ని సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఒక ఎంపీ ప్రజలతో మమేకమై ప్రతి చిన్న సమస్యకు



స్పందించి ప్రజా సమస్యలు తీర్చడమే జీవిత లక్ష్యంగా పెట్టుకొని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ దేశంలోనే ఆదర్శ ఎంపీగా వెలుగొందుతున్నారని జన నాయకులు రఘునందన్ రావు గారు వనదుర్గా మాత ఆశీర్వాదాలతో కలకాలం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ప్రజాసేవలో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాగభూషణం,లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్,కోళ్ల మల్లేశం,సీతానగర్ మల్లేశం, కార్యదర్శులు రాజు,నాగరాజు, కోశాధికారి చంద్రయ్య, బీజేవైఎం శ్రవణ్,ఎల్లేష్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో దొంగతనానికి పాల్పడిన దొంగలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : పక్కా ప్రణాళికతో దొంగతనానికి పాల్పడిన దొంగలు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల కారల్ మార్క్స్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్న మెండు రవికుమార్ ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి పక్క సమాచారంతో దొంగతనానికి పాల్పడిన పాల్పడినట్టు తెలుస్తుంది. ఈ ఘటన పట్ల పట్టణంలోని ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు. ఇంటి యజమాని లేని సమయం చూసి పాల్పడినట్టు తెలుస్తుంది. చుట్టాల ఇంట్లో శుభకార్యానికి వెళ్లిన అతను తిరిగి వచ్చేసరికి ఆదివారం అర్ధరాత్రి దుండగులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో భద్రపరచిన సుమారు 10 తులాల బంగారం, రూ.1 లక్ష నగదును దోచుకున్నట్టు సమాచారం. సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు తలుపులు ధ్వంసమైన దృశ్యాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. సామాన్లను ఎక్కడపడితే అక్కడ చిందరవందరగా పడేయడంతో విషయాన్ని గమనించిన కుటుంబీకులు దుఃఖ సాగరంలో మునిగారు. కిరాణా షాపు నడుపుకుంటూ జీవన ఉపాధి పొందుతూ కష్టపడి సంపాదించిన సొమ్ము దొంగతనం జరిగేసరికి దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ధర్మపురి, మార్చి 23 : రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలంలో పార్టీ గ్రామస్థాయి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మొక్కట్రావ్ పేట గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షునిగా యాగండ్ల మల్లేష్ యాదవ్ ను కార్యకర్తలుంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల ఎన్నికల పరిశీలకులు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని గ్రామంలో మరింత పటిష్టం చేసి, రాబోయే జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాగండ్ల తిరుపతి యాదవ్, మండల పార్టీ నాయకులు,చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్, రంగు తిరుపతి గౌడ్, జగడం కోటి, బుద్దె మల్లేష్, కొప్పుల రత్నం, కొప్పుల బాపు, మల్యాల అంజి, బండారి బొందయ్య, కొప్పుల ఏలియా, కొప్పుల విజయ్, మల్యాల భీమయ్య, బోరే భీమయ్య, రాజనాల సురేష్, మేకల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగు తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వ హిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలిం చారు. ఈ తనిఖీలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్స్ రికవరీ చేసిన భూపాలపల్లి పోలీసులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : భూపాలపల్లి పోలీసులు రెండు సెల్ ఫోన్స్ రికవరీ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోనులను తక్కువ సమయంలో బాధితులకు అప్పగించారు. వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నంబర్ ను వెబ్ సైట్ లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి బొడ్డు మహేష్, సమ్మయ్య ఫోన్లు రికవరీ చేసి వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సెల్ ఫోన్స్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే మొబైల్ కు సంబధిత వివరాలు వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తిగా వివరాలు నమోదు చేసిన వారి సెల్ పవన్ పట్టుకోవడం జరుగుతుందని, ఈ సాంకేతికతను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## శ్వేత నాగు పాముతో భయబ్రాంతులకు గురైన గ్రామస్తులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : శ్వేత నాగు పాముతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల సాంబయ్య అనే వ్యక్తి ఇంటిలోకి చొరబడిన శ్వేతనాగు చూసిన కుటుంబీకులు ఒక్కసారిగా భయపడి దానిని బయటకి పంపించాలని ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో భాగంగా శ్వేత నాగు వారి ఇంటి ఆవరణలోకి వచ్చి పాము బుసలు కొడుతూ పడగవిప్పేసరికి భయపడిన గ్రామస్తులు పాములు పట్టే అతను భూపాలపల్లిలో నివాసం ఉంటున్న రహీంకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న రహీం వెంటనే అక్కడికి చేరుకొని ఎలాంటి ప్రాణాపాయ స్థితి లేకుండా పామును వారి ఆధీనంలోకి తీసుకొని దగ్గరలో ఉన్న అడవిలో వదిలారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పామును పట్టి అడవిలో వదిలినందుకు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



## గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా**

**- చూడాలని అధికారులకు ఆదేశం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ప్రజా పోరాటాల అమరుడు నేడే పరశురాములు వర్ధంతి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మార్చి 23 : పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండ లం పెద్దంపేట గ్రామానికి చెందిన ప్రజాసంఘాల ప్రజా ఉద్యమాల పోరుపిడికిలి అమరుడు ఆముల పరుశురాములు 36వ వర్ధంతి స్మారక సదస్సును ఈ నెల 24 మంగళవారం బంధుమిత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. విద్యావంతుడు న్యాయవాద వృత్తి తోపాటు విప్లవ విద్యార్థి ఉద్యమ నాయకునిగా విద్యార్థుల సమస్య లపై పోరాడిన పరుశురాములు ప్రజా సమస్యలపై సైతం తన గళ మెత్తారు. భూస్వాముల పెత్తనాలకు వ్యతిరేకంగా వెట్టి చాకిరి అంటరానితనం రూపుమాపేందుకుపోరు జెండా పట్టి చివరి ఊపిరి వరకు పరశురాములు పోరు పిడికిలి విడువలేదు. కొన్ని అరాచక శక్తులు సహించలేక మాటుగాచి దొంగ దెబ్బ తీసి హత్య చేశారు. అప్పటినుంచి బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ప్రతి ఏటా అమరుడు పరుశురాముల పేరిట స్మారక కార్యక్రమంలో భాగంగా పేదలకు చిరుకానుకలను అందిస్తూ పరశురాములు సోదరుడు అంతర్గాం మండల మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ అమరుడు పరశురాములు జ్ఞాపకాలను పదిలం చేస్తున్నారు.

# ఆరోగ్యం



## ఉదయాన్నే ఈ 7 పనులు చేస్తే చాలు.. ఫాస్ట్‌గా కోటీశ్వరులు అయిపోతారు!, ఆరోగ్యం కూడా!

జీవితంలో విజయం సాధించాలంటే మనస్సులో పాజిటివ్ ఆలోచనలు, ప్రేరణ ఉండటం ఎంతో అవసరం. మన చుట్టూ పాజిటివ్ వ్యక్తులు ఉన్నా.. మన మనసులో మంచి ప్రేరణ లేకపోతే మనం ముందుకు వెళ్ళలేం. మనస్సులో సానుకూల భావనలు ఉన్నప్పుడు, ఏ సమయంలోనైనా మనం కష్టాలు ఎదుర్కొన్నా వాటిని అధిగమించి విజయం సాధించగలుగుతాం. మీరు నిరంతరం చెడు ఫలితాలు వస్తున్నా, వాటిని ఎక్కువగా ఎదుర్కొంటుంటే.. ఈ 7 మార్నింగ్ హాబిట్స్‌ను మీ రోజు ప్రారంభంలో చేసేయండి. ఈ అలవాట్లు మీ మనస్సులో సానుకూల ఆలోచనలు జలగపెడతాయి, మరియు మీరు మీరే ప్రేరణను పొందగలుగుతారు. తద్వారా మీరు అనుకున్న పనులన్నిటినీ పూర్తి చేయగలుగుతారు. ఆ హ్యాబిట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..

1. దేవుడిని మొక్కడం: నిద్రలేచిన వెంటనే, మీ రోజు దేవుడికి మొక్కడం, మొక్కులు చెల్లించడం ద్వారా ప్రారంభించండి. కొంతమంది మంచం నుంచి దిగడమే ఆలస్యం వారికి ఎక్కడ లేని అలసట వచ్చేస్తుంది. బద్ధకంతో కూర్చుండిపోతారు. అందుకే ప్రతిరోజూ తమ తమ రోజును ప్రారంభించే ముందు దేవుడి ఫోటో ముందు నిల్చొని వారిని మొక్కి రోజును ప్రారంభించండి, మీ రోజు అద్భుతంగా మారుతుంది.

2. వ్యాయామం చేయడం ప్రతి రోజూ ఉదయం 5 నిమిషాల వ్యాయామంతో ప్రారంభించడం మంచిది. ఇది మీ శరీరానికి, మనస్సుకు మంచిది. అలాగే మీ జీవితంపై సానుకూలమైన ప్రభావం చూపిస్తుంది. కాలక్రమంలో, మీరు ఈ వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకుంటారు, అది మీరు 30 నిమిషాల వరకు కొనసాగించగలుగుతారు.

3. నీరు తాగడం నిద్రలేచిన తర్వాత నీరు తాగడం ఎంతో ముఖ్యం. 7–8 గంటలు నిద్ర పోయిన తర్వాత శరీరానికి శక్తి చాలా అవసరం. ఆ శక్తి పొందడానికి మంచి మార్గం నీరు తాగడం. దీని వల్ల మీ మెటాబాలిజం పెరుగుతుంది. శరీరంలో ఉన్న టాక్సిన్స్ తొలిగిపోతుంది. కాబట్టి, ఉదయం టీ లేదా కాఫీ తీసుకోవడానికి ముందు నీరును తాగి మీ రోజును ప్రారంభించండి.

4. చేయాల్సిన పనులు లిస్ట్ చేసుకోండి

ఉదయం కలిగిన సానుకూల శక్తితో, ఆ రోజు చేయాల్సిన పనులను జాబితా చేయండి. అవి మీకు ఆ రోజు మైలురాయిలను చేరుకునేందుకు ప్రేరణను ఇస్తాయి. 5. ఫోన్‌ను దూరంగా ఉంచండి ఉదయం లేచిన వెంటనే, మీ మొబైల్, ల్యాప్టాప్ లేదా టీవీ నుంచి దూరంగా ఉండండి. గడియారాన్ని చూసి సమయాన్ని చూసుకోండి. ఫోన్ పట్టుకోవడం వల్ల మీరు అనవసరమైన మెసేజ్లు, మెయిల్స్ లేదా సోషల్ మీడియా అప్ డేట్స్‌తో సమయాన్ని వృథా చేస్తారు, అలాగే ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది.

6. ఆరోగ్యకరమైన అల్పాహారం ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం ముఖ్యమైనది. ఉదయం పండ్లు, గింజలు, మొలకెత్తిన గింజలు వంటి ఆహారాలు తీసుకుంటే శరీరానికి మరియు మెదడుకు మంచి శక్తి అందుతుంది, తద్వారా మీరు మొత్తం రోజు పనిచేసే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. 7. ప్రస్తుత పనిలో దృష్టి సారించండి మీరు చేస్తున్న పనిని పూర్తి మరిచిపోకుండా దృష్టిని కేంద్రీకరించండి. ఇతర ఆలోచనలు మీ మనస్సులోకి రానివ్వకండి. దీనివల్ల మీరు పనిని సరిగ్గా పూర్తి చేయగలుగుతారు, సమయం వృథా చేయకుండా కచ్చితంగా మీరు విజయం సాధించగలుగుతారు. ఈ 7 అలవాట్లు మీ మనస్సులో సానుకూల ఆలోచనలన్నింటిని పెంచుతూ, విజయాన్ని సాధించడంలో మీకు సహాయం చేస్తాయి.

## పురాతన రాజులు మటన్‌ను ఇలాగే వండుకొని తినేవారు



హైదరాబాద్ అంటే మనందరికీ గుర్తుకొచ్చేది బిర్యాని, ఇరానీ చాయ్ మాత్రమే. దీంతో పాటూ రకరకాల చూడముచ్చటైన ప్రదేశాలు అనేకం ఉంటాయి. అలాగే హైదరాబాద్ అంటే గుర్తుకొచ్చేది చరిత్ర, ఆ చరిత్రలో దాగి ఉన్న ఎన్నో రకాల వంటలు కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే హైదరాబాద్‌లో పురాతన కాలం నుంచి వారసత్వంగా వస్తున్న ఎన్నో రకాల వంటకాలు ఉన్నాయి. ఇవి ప్రపంచ వ్యాప్తంగా కూడా చాలా ప్రాముఖ్యతను సంపాదించుకున్నాయి. అలాంటి వాటిల్లో ఒకటే బిర్యాని, ఇంకొకటి పత్తర్ కా ఘోష్. హైదరాబాదీ బిర్యాని గురించి మనందరికీ తెలిసిందే. దానిని ఎలా చేసుకోవాలో కూడా తెలుసు. కానీ చాలా మందికి పత్తర్ కా ఘోష్ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఈ పత్తర్ కా ఘోష్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఏ విధంగా దానిని చేసుకోవాలి అనేది తెలుసుకుందాం.

పత్తర్ కా ఘోష్ తయారు చేయడానికి కావలసిన పదార్థాలు: మటన్ లేదా గొర్రె మాంసం పెరుగు అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు కారం ధనియాల పొడి గరం మసాలా ఉప్పు నూనె.

పత్తర్ కా ఘోష్ తయారీ విధానం: మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పెరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు వేసి మాంసాన్ని బాగా కలపాలి. ఒక పెద్ద రాయిని బాగా వేడి చేయాలి. నూనె రాసి మాంసం ముక్కలను రాయిపై వేసి కాల్చాలి. మాంసం బాగా ఉడికిన తర్వాత, దాన్ని సర్వ్ చేయాలి. ప్రత్యేకత: పత్తర్ కా ఘోష్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఇది రాతిపై వండటం వల్ల దీనికి ఒక ప్రత్యేకమైన రుచి వస్తుంది. అంతేకాకుండా, ఇది చాలా ఆరోగ్యకరమైన వంటకం. ఇందులో నూనె చాలా తక్కువగా ఉపయోగిస్తారు.

ఆరోగ్య ప్రయోజనాలు: మాంసంలో ప్రోటీన్ ఉంటుంది, ఇది శరీర కణాల నిర్మాణానికి మరియు మరమ్మత్తుకు అవసరం. ఇందులో ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. జింక్ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బి12 నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. పత్తర్ కా ఘోష్‌లో నూనె తక్కువగా ఉండటం వల్ల ఇది ఆరోగ్యకరమైన వంటకం. హైదరాబాద్‌లో పత్తర్ కా ఘోష్ ప్రత్యేకమైన వంటకం. పాతబస్తీలో దీనిని ప్రత్యేకంగా తయారు చేస్తారు. పర్యాటకులు హైదరాబాద్ వచ్చినప్పుడు, ఈ వంటకాన్ని తప్పకుండా రుచి చూస్తారు. అలాగే ఈ ఆహారాన్ని తక్కువగా తినాలి. అధిక మొత్తంలో తీసుకుంటే ఎన్నో రకాల సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

## నార్త్ ఇండియా ఫేమస్ డెజర్ట్ ఇదే..

### సమ్మర్ లో తింటే అదిరిపోతుంది,ఎలా చేయాలంటే



నార్త్ ఇండియాలో చాలా పాపులర్ డెజర్ట్ లలో రబ్డీ ఒకటి. ఇది పాలును చాలా సేపు మరిగించడం ద్వారా తయారుచేస్తారు. దీనిని సాధారణంగా యాలకులు, కుంకుమ పువ్వు, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌తో అలంకరిస్తారు. రబ్డీ తన ప్రత్యేకమైన రుచి కారణంగా చాలా మందికి ఇష్టమైన స్వీట్ గా మారిపోతుంది. దీనిని నేరుగా తినవచ్చు లేదా గులాబ్ జామున్, జలేబీ, మాల్పువా వంటి ఇతర స్వీట్లతో కలిపి ఆస్వాదించవచ్చు. రబ్డీని ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

రబ్డీ తయారీకి కావలసిన పదార్థాలు పాలు – 1 లీటరు (ఫుల్ ఫ్యాట్ పాలు) చక్కెర – 4–5 టేబుల్ స్పూన్లు యాలకుల పొడి – 1/4 టీ స్పూన్ కుంకుమ పువ్వు బాదం పిస్తా జీడిపప్పు.

రబ్డీ తయారీ విధానం –ముందుగా అడుగు మందంగా ఉండే గిన్నె లేదా కడాయి స్టవ్ మీద పెట్టి అందులో పాలు పోసి మీడియం మంట మీద మరిగించండి. పాలు పొంగి రాకుండా మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి.

–పాలు మరుగుతున్నప్పుడు దానిపై మీగడ (%ఎతీముఎ%) ఏర్పడుతుంది. దానిని గరిటెతో తీసి గిన్నె అంచులకు అంటించండి. –మంటను తగ్గించి పాలను నెమ్మదిగా మరిగించడం కొనసాగించండి. పాలు వాటి అసలు పరిమాణంలో సగానికి లేదా మూడవ వంతుకు వచ్చే వరకు మరిగించాలి. ఇందుకు సుమారు 45 నిమిషాల నుండి 1 గంట వరకు పట్టవచ్చు. –పాలు చిక్కబడిన తర్వాత చక్కెర వేసి పూర్తిగా కరిగిపోయే వరకు మరిగించండి. –తర్వాత అందులో యాలకుల పొడి, కుంకుమ పువ్వు వేసి కలపండి. కుంకుమ పువ్వు రంగు, సువాసన రబ్డీకి వస్తాయి. –చివరగా తరిగి పెట్టుకున్న డ్రై ఫ్రూట్స్ బాదం, పిస్తా, జీడిపప్పు వేసి కలపండి. కొద్దిగా డ్రై ఫ్రూట్స్ గార్నిష్ కోసం ఉంచవచ్చు. –రబ్డీ కావలసిన చిక్కదనానికి వచ్చిన తర్వాత మంటను ఆపివేయండి. అది చల్లారిన తర్వాత మరింత చిక్కబడుతుంది. –రబ్డీని పూర్తిగా చల్లారనివ్వండి, ఆపై ఫ్రిజ్‌లో కనీసం 2–3 గంటలు ఉంచండి. చల్లగా తింటే రబ్డీ మరింత రుచిగా ఉంటుంది. – తినే ముందు మిగిలిన డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేయండి.

## నార్త్ ఇండియా స్పెషల్ 'వెజ్ హండీ దివానీ'..మాటల్లో వర్ణించలేని టేస్ట్,ఎలా చేయాలంటే



వెజ్ దివానీ హండీ తయారీకి కావలసిన పదార్థాలు క్యారెట్ – 1 బంగాళాదుంప – 1 కాలీఫ్లవర్ ముక్కలు – 1 కప్పు పచ్చి బఠానీలు – 1/2 కప్పు క్యాప్సికమ్ ముక్కలు – 1/2 కప్పు ఫ్రెంచ్ బీన్స్ – 1/4 కప్పు పనీర్ – 100 గ్రాములు ఉల్లిపాయలు – 2 టమోటాలు – 2 అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్.

జీడిపప్పు – 10–12 బాదం పప్పు – 8–10 పాలు లేదా క్రీమ్ – 1/2 కప్పు పెరుగు – 2 టేబుల్ స్పూన్లు నూనె లేదా నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు పసుపు పొడి – 1/2 టీ స్పూన్ కారం పొడి – 1 టీ స్పూన్ ధనియాల పొడి – 1 టీ స్పూన్ జీలకర్ర పొడి – 1/2 టీ స్పూన్ గరం మసాలా – 1/2 టీ స్పూన్ కసూరి మేథీ – 1 టీ స్పూన్ ఉప్పు – రుచికి తగినంత కొత్తిమీర –కొంచెం.

వెజ్ దివానీ హండీ తయారీ విధానం –ముందుగా ఒక గిన్నెలో వేడి నీరు పోసి జీడిపప్పు, బాదం పప్పులను 15–20 నిమిషాలు నానబెట్టాలి. –నానిన తర్వాత వాటిని మెత్తని పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా పాలు లేదా నీరు కలపవచ్చు. –ఇప్పుడు అన్ని కూరగాయలను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. –పనీర్ ఉపయోగిస్తుంటే దానిని కూడా చిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా వేయించి పక్కన పెట్టుకోవచ్చు. –ఇప్పుడు స్టవ్ మీద అడుగు మందం ఉంటే బాండీ పెట్టి నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. –నూనె వేడెక్కిన తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. –తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. –ఇప్పుడు టమోటా గుజ్జు వేసి నూనె పైకి తేలే వరకు ఉడికించాలి. –పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. కొన్ని సెకన్ల పాటు వేయించాలి. –తయారుచేసుకున్న జీడిపప్పు, బాదం పేస్ట్ వేసి బాగా కలిపి 2–3 నిమిషాలు ఉడికించాలి. –పెరుగు వేసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి, కొద్దిగా ఉడికించాలి. –ఇప్పుడు కట్ చేసుకున్న అన్ని కూరగాయలు వేసి గ్రేవీతో బాగా కలపాలి. –రుచికి తగినంత ఉప్పు వేసి కలపాలి. –కొద్దిగా నీరు పోసి మూత పెట్టి మీడియం మంటపై కూరగాయలు మెత్తగా ఉడికే వరకు సుమారు 15–20 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. –కూరగాయలు ఉడికిన తర్వాత గరం మసాలా, కసూరి మేథీని చేతులతో నలిపి వేయాలి. –తర్వాత పాలు లేదా క్రీమ్ వేసి ఒక నిమిషం పాటు ఉడికించాలి. –వేయించిన పనీర్ ముక్కలు వేసి మెల్లగా కలపాలి. –చివరగా తరిగిన కొత్తిమీరతో గార్నిష్ చేయాలి. అంటే వెజ్ దివానీ హండీ రెడీ.

# సినిమా న్యూస్





## రాశి తెలివైన ప్లాన్.. మరి శ్రీలీల సంగతేంటి?

టాలీవుడ్ లో గ్లామర్ స్టార్ హీరోయిన్ల పరిస్థితిపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఒకప్పుడు వరుస ఆఫర్లతో బిజీగా ఉన్న కొంతమంది హీరోయిన్లు ఇప్పుడు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా యంగ్ బ్యూటీలు శ్రీలీల, రాశి ఖన్నా వంటి హీరోయిన్ల కెరీర్ పై ఆ చర్చ మరింత ఎక్కువగా జరుగుతోంది. ఇప్పటికే యూత్ లో మంచి క్రేజ్ సంపాదించిన శ్రీలీల ఇటీవల భారీ ప్రాజెక్టుల్లో నటించినప్పటికీ, అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి.

పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇటీ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై భారీ అంచనాలు ఉండగా, ఆశించిన రేంజ్ లో రాణించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో శ్రీలీల కెరీర్ ప్లాన్ పై ఇప్పుడు ఇండస్ట్రీలో కొత్త డౌట్స్ వినిపిస్తున్నాయి. మరోవైపు రాశి ఖన్నా పరిస్థితి కూడా అంత భిన్నంగా లేదు. ఆమె నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అయితే, రాశి మాత్రం పరిస్థితిని అర్థం చేసుకుని ముందుగానే తెలివైన ప్లాన్ ను రెడీ చేసుకున్నట్లు కనిపిస్తోంది. సినిమాల్లో అవకాశాలు తగ్గుతున్న వేళ, ఆమె ఓటీటీ ప్లాట్ ఫామ్స్ వైపు అడుగులు వేసింది. వెబ్ సిరీస్ లు, డిజిటల్ కంటెంట్ ద్వారా కొత్త ప్రేక్షకులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. ఆ ప్లాన్ రాశి ఖన్నాకు కొంతవరకు ప్లస్ అయిందని చెప్పాలి. ఓటీటీ ప్రాజెక్టులు ఆమెకు కొత్త ఇమేజ్ ను తీసుకువచ్చాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటిగా తన టాలెంట్ చూపించడానికి ఆ ప్లాన్ సహాయపడుతుంది. కానీ శ్రీలీల మాత్రం ఇంకా అలాంటి ఆప్షనల్ ప్లాన్ వేసుకున్నట్లు కనిపించడం లేదు. ప్రస్తుతం ఆమె థియేట్రికల్ సినిమాలపైనే ఆధారపడుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఒకవైపు రిస్క్ గా మారే అవకాశం ఉందని సినీ ప్రియులు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే వరుసగా సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోతే, హీరోయిన్లకు అవకాశాలు తగ్గే ప్రమాదం ఉంటుంది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మార్పులకు తగినట్టు అడుగులు వేయాల్సిందే. గతంలో అనేకమంది హీరోయిన్లు కూడా ఇలాంటి పొజిషన్ ను ఎదుర్కొని, వెబ్ సిరీస్ లు లేదా ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ తిరిగి బిజీ అయ్యారు. రాశి కూడా అదే ప్లాన్ తో ముందుకు వెళ్లడం ఆమెకు హెల్ప్ అవుతుంది



## క్రేజీ డైరెక్టర్‌తో పవన్ పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్!


పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయాలలో బిజీగా ఉంటూనే సినిమాలకు టైమ్ కేటాయిస్తున్నారు. ఒక్కో సినిమాకు పర్‌ఫెక్ట్ వర్కింగ్ డేస్‌ని సెట్ చేసుకుని అటు పాలిటిక్స్‌ని, ఇటు సినిమాలని బ్యాలెన్స్ చేస్తున్నారు. సినిమాల కోసం సరికొత్త ఫార్ములాని ఫాలో అవుతున్న పవన్ కల్యాణ్ అదే ప్లానింగ్‌తో ఇటీవల -ఓజీ-, హరీష్ శంకర్ డైరెక్షన్‌లో రూపొందిన -ఉస్తాద్ భగత్‌సింగ్- వంటి సినిమాలని పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం తెలిసిందే. రీసెంట్‌గా విడుదలైన -ఉస్తాద్ భగత్‌సింగ్- బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని రాబడుతూ ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. -గబ్బర్‌సింగ్- వంటి బ్లాక్ బస్టర్ తరువాత హరీష్ శంకర్‌తో కలిసి పవన్ చేసిన సినిమా కావడంతో అభిమానుల్లో సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఆఅంచనాలకు తగ్గట్టే భారీ స్థాయిలో థియేటర్లలోకి వచ్చేసిన -ఉస్తాద్ భగత్‌సింగ్- బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో రన్నవుతోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత పవన్ కల్యాణ్ స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డితో కలిసి ఓభారీయాక్షన్ డ్రామాని చేయడానికి రెడీ అవుతున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి ఈ మూవీని నిర్మించబోతున్నారు.దర్శకుడు, రచయిత వక్కంతం వంశీ ఈ మూవీకి రచనా సహకారం అందిస్తున్నారు. గత నాలుగేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ త్వరలో సెట్స్‌పైకి వెళ్లిబోతోంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న సురేందర్‌రెడ్డి ఈ మూవీతో ఎలాగైనా బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలని భావిస్తున్నారట. ఇందులో భాగంగానే పవన్‌కు తగ్గ పర్‌ఫెక్ట్ స్టోరీని రెడీ చేసి ఓకే చెప్పించుకుని ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనుల్లో బిజీగా ఉన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాల్ని వెల్లడించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా మరో క్రేజీ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా తెలిసింది. -ప్రస్థానం- సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న దేవా కట్టా రీసెంట్‌గా పవన్‌కు ఓ పవర్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీని వినిపించారట. స్టోరీ అదిరిపోవడం, సమకాలీన రాజకీయాలకు అద్దంపట్టేలా ఉండటంతో పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. ఇప్పటికే స్క్రిప్ట్‌ని పర్‌ఫెక్ట్‌గా లాక్ చేసిన దేవా కట్టా ఇందులో పవన్ కల్యాణ్ పొలిటికల్ భావజాలాన్ని, ఆయన సిద్ధాంతాలని ప్రతిబింబించేలా క్యారెక్టర్‌ని పవర్ ఫుల్‌గా డిజైన్ చేశారట. గతంలో పవన్ తన భావాలని తెరపై ఆవిష్కరిస్తూ -సత్యాగ్రహి- మూవీ చేయాలనుకున్నారు. అదే ఫార్ములా స్టోరీతో పక్కాగా పవన్ భావజాలాన్ని ప్రతిభింబిస్తూ దేవా కట్టా పవర్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్‌ని రెడీ చేశాడట. కమర్షియల్ హంగులతో తెరపైకి రానున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాల్ని త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని తెలిసింది.

## విజయ్ సినిమాను వదులుకున్న డైరెక్టర్.. ఎందుకంటే?



సినీ ఇండస్ట్రీలో ఒక హీరో చేయాల్సిన సినిమా మరో హీరో చేతికి వెళ్లడం కొత్త విషయం కాదు. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రం పరిస్థితుల వల్ల మిస్ అవుతాయి. తర్వాత అవే సదరు హీరో మిస్సైన బ్లాక్‌బస్టర్స్ గా చర్చకు వస్తాయి. తాజాగా అలాంటి ఆసక్తికరమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ చేయాల్సిన ఒక సినిమా చివరికి మరో హీరో వద్దకు వెళ్లడం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించి, నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్జే బాలాజీ మూకుత్తి అమ్మన్ అనే సినిమాతో డైరెక్టర్ గా కూడా తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన విజయ్ కోసం ప్రత్యేకంగా ఒక కథను సిద్ధం చేశారు. 2023లో విజయ్‌ను కలిసి ఈ కథను నేరేట్ చేయగా, ఆ కథ ఆయనకు నచ్చినట్టు సమాచారం. అయితే విజయ్ కొన్ని కీలక మార్పులు సూచించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కథలో మరింత వినోదం పెంచాలని, అలాగే సినిమా పనులను చాలా వేగంగా పూర్తి చేయాలని ఆయన కోరినట్టు బాలాజీ వెల్లడించారు.

ఇక్కడే ఈ ప్రాజెక్ట్‌కు అసలు ట్విస్ట్ వచ్చింది. అప్పటికే రాజకీయాల్లోకి అడుగుపెట్టే ఆలోచనలో ఉన్న విజయ్, తనకు ఉన్న పరిమిత సమయం కారణంగా ఫాస్ట్ ట్రాక్‌లో సినిమాలు పూర్తి చేయాలనుకున్నారు. ఈ నేపథ్యంలో తాను సూచించిన టైంలైన్‌లో సినిమా పూర్తవ్వాలని స్పష్టంగా చెప్పినట్టు తెలుస్తోంది. కానీ డైరెక్టర్ గా కథను తనకు నచ్చిన విధంగా మలచుకోవడానికి, ప్రొడక్షన్‌ను క్వాలిటీతో పూర్తి చేయడానికి సమయం అవసరమని భావించిన బాలాజీ, ఆ వేగానికి సరిపోలలేకపోయారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదు. స్టార్ హీరోతో సినిమా చేసే అవకాశం వచ్చినా, తన పని విధానాన్ని కాంప్రమైజ్ చేయకుండా వెనక్కి తగ్గిన బాలాజీ నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. స్టార్ డిమాండ్స్, డైరెక్టర్ విజన్ మధ్య జరిగే ఈ తరహా టైంలైన్ క్లాష్ లు సాధారణమే అయినా, ఇలాంటి సందర్భాల్లో ప్రాజెక్టులు పూర్తిగా మారిపోవడం అరుదుగా జరుగుతుంది. అయితే ఈ కథ ఇక్కడితో ఆగలేదు. విజయ్ కోసం రెడీ చేసుకున్న అదే కథను బాలాజీ తరువాత మరో స్టార్ హీరో అయిన సూర్యకు వినిపించగా, ఆయన వెంటనే ఓకే చెప్పినట్టు చెప్పారు. కరుప్పు టైటిల్ తో తెరకెక్కిన ఈ సినిమా ప్రస్తుతం రిలీజ్ కు ముస్తాబవుతోంది. దీంతో ఇదే కథ విజయ్‌తో తెరకెక్కి ఉంటే ఎలా ఉండేదీ? అది నిజంగా బ్లాక్‌బస్టర్ అయ్యేదా? లేక ఇప్పుడు రూపుదిద్దుకున్న వెర్షన్‌నే ఆడియన్స్ ఎక్కువగా అంగీకరిస్తారా? అనే దానిపైనే అందరి దృష్టి ఉంది. సినీ ఇండస్ట్రీలో కథలకంటే టైమింగ్ ముఖ్యమైపోయే సందర్భాలు కూడా ఉంటాయనే విషయాన్ని ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తోంది.



## మళ్లీ పెళ్లి కచ్చితంగా.. కానీ అప్పుడే కాదు!

మెగా డాటర్ నటి నిహారిక కొణిదెల వైవాహిక జీవితం గురించి తెలిసిందే. చైతన్య జొన్నలగడ్డతో వివాహ బంధం ముగిసిన తర్వాత? నిహారిక పూర్తి దృష్టిని కెరీర్‌పై మళ్లించి నిర్మాతగా బిజీ అయింది. వెబ్ సిరీస్ నిర్మాణంతో పాటు సినిమాలను యాక్టివ్ గా ప్రొడ్యూస్ చేస్తుంది. యధావిధిగా బుల్లి తెర ఎంటర్ టైన్ మెంట్ షోల్లోనూ పాల్గొంటుంది. అయితే నిహారిక రెండవ పెళ్లి నెట్టింట చర్చ అంతే కామన్ గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా పెళ్లి గురించి వస్తోన్న వార్తలపై స్పందించింది. -భవిష్యత్తులో మళ్లీ పెళ్లి ఖచ్చితంగా చేసుకుంటాను. కానీ అప్పుడే కాదు- అని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తన ప్రాధాన్యత కేవలం సినిమా నిర్మాణం ,నటనపైనే ఉందని నిహారిక తెలిపారు. -ప్రతి ఒక్కరూ పెళ్లి అనేది జీవితాంతం ఉండాలని కోరుకుంటారు. కానీ కొన్నిసార్లు పరిస్థితులు మనం ఊహించినట్లు ఉండవని- తన గత అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. ఒక రిలేషన్‌షిప్ వర్కౌట్ కాకపోవడానికి అనేక కారణాలు ఉంటాయని, ప్రస్తుతానికి తాను ఆ చాప్టర్ నుంచి బయటపడి కెరీర్ గ్రాఫ్‌ను పెంచుకునే పనిలో ఉన్నానని పేర్కొన్నారు. -పిల్లలను కనాలనే కోరిక తనకు ఉందని, దాని కోసం పెళ్లి అనేది తప్పనిసరి అని సరదాగా వ్యాఖ్యానించారు. అయితే ఆ సమయం ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడే చెప్పలేనని కాలమే అన్ని నిర్ణయిస్తుంది- అని ఆసక్తికర సమాధానమిచ్చారు. సరైన వ్యక్తి దొరికినప్పుడు ఖచ్చితంగా మళ్ళీ వైవాహిక బంధంలోకి అడుగుపెడతానని హింట్ ఇచ్చారు. అలాగే ఇంట్లో తన నిర్ణయాలకు తండ్రి నాగబాబు, అన్నయ్య వరుణ్ తేజ్ పూర్తి మద్దతు ఇస్తారని నిహారిక చెప్పుకొచ్చారు. అన్నయ్య వరుణ్ తేజ్, వదిన లావణ్య త్రిపాఠిల వివాహ బంధాన్ని చూస్తుంటే సంతోషంగా ఉంటుందన్నారు. తన విషయంలో కూడా అంతా మంచే జరుగుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను తాను పెద్దగా పట్టించుకోనని, తన వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తానని ధీటుగా సమాధానమిచ్చారు. నిర్మాతగా -కమిటీ కుర్రోళ్లు- చిత్రంతో నిహారిక మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం -రాకాస- అనే హారర్ కామెడీ సినిమాతో ఏప్రిల్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్ర ప్రమోషన్లలో భాగంగా ఆమె తన మనసులోని మాటను బయటపెట్టడం మెగా అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. కెరీర్ పరంగా సక్సెస్ అవుతున్న నిహారిక, వ్యక్తిగత జీవితంలో కూడా త్వరలోనే స్థిరపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

ప్రజాలక్ష్యం



# బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా, కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి, ఇంతవరకు చెల్లించ లేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నిం చారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

# విద్యుత్ శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

మొదటిపేజీ తరువాయి

పడొద్దని భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చాం అని ఈ సందర్భంగా సిఎం అన్నారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ.కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తూ విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పోయిన ఓర్సు సురేశ్, ముక్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున చెక్కులు రేవంత్ రెడ్డి అంద చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావే శాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాం అన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ప్లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శ కంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీ లు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్ల వచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల పక్రియలో పారదర్శ కతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదు చ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళ నాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

మొదటిపేజీ తరువాయి

చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు , నూతనంగా ప్రకటించిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాలను చూసి బీఆరఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. విరు పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్క చెప్పండి.. మేము ఈ రెండేళ్లలో ఎన్ని ఇస్తామో చూపిస్తాం అని ఆమె సవాలు విసిరారు. హరీష్ రావు పడుతున్న బాధ అంతా అధికారం పోయిందనే తప్ప, ప్రజల విద ప్రేమతో కాదని సీతక్క వ్యాఖ్యానించారు. సీటు మారగానే చరిత్ర మారిపోదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆమె సూచించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నా మని వెల్లడించారు.ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టుల కు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెకిసిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం.

ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

మొదటిపేజీ తరువాయి

నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడాఅమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీశ్‌రావు అసహనం వ్యక్తంచేశారు.తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గారు సమాధానం చెప్పాలన్నారు.తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. ఈ సందర్భంగా తలసానిజోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

# రైతు సంక్షేమం కోసమే ఇందిరమ్మ ప్రభుత్వం

**- వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**- రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ ప్రభుత్వమని, రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాములు నాయక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటనే కాకుండా వాణిజ్య పంటల వైపు రైతులను మళ్ళించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అధిక లాభాలు కలిగిన ఆయిల్ పామ్,అంతర్ పంటల వేయడం ద్వారా రైతులు మరింత ముందుకు సాగుతారని తెలిపారు, మహబూబాబాద్ జిల్లాలో సారవంతమైన నేలలు ఉన్నాయని అందుకు తగిన విధంగా పంటలు వేయాలని ఆర్టికల్చర్,అగ్రికల్చర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వారికి అవగాహన కల్పించాలన్నారు.గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో క్షణిక ఆవేశంతో గడ్డి మందు సేవించి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తొందరపాటు నిర్ణయాల వలన వారి జీవితాలను అగమ్య గోచరంలో వేసుకోవడం జరుగుతుందన్నారు.గడ్డి మందు నివారణకు కోసం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ ని కలిసి కోరడం జరిగిందని అన్నారు,వివిధ కారణాల వలన ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ చేదోడువాదోడుగా ఉందని అన్నారు.నాణ్యమైన విత్తనాలు ఎరువుల ఉత్పత్తికి సంబంధించి ఫర్టిలైజర్ షాపులు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రైతు భరోసా,రైతు బీమా,పెట్టుబడి సహాయం,సన్నవడ్లకు 500 బోనస్,తదితర పథకాలను అందిస్తున్నామని చెప్పారు.ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ దేశానికి రైతు ఆదర్శమని రైతుకు సంబంధించి ఎక్కడ లేని విధంగా వారి సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో చిన్న చిన్న కలహాలు,కుటుంబ సమస్యలతో గడ్డి మందు సేవించి చనిపోవడం జరుగుతుందని,అలాంటి తొందర పాటు నిర్ణయాలు తప్పు అని భావించారు,రైతు,ఎస్సీ,ఎస్టీ బహుజనల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.అధిక మోతాదులో ఎరువులు ఫర్టిలైజర్స్ వినియోగిస్తే భూమి యొక్క సారవంతమైన బలాన్ని కోల్పోవడం జరుగుతుందని,తగిన మోతాదులో మాత్రమే ఎరువులను వినియోగించాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ సభ్యుల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ కమిషన్, రైతు కమిషన్ సభ్యులు వారి కృషి కోసం నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు.

# దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

మొదటిపేజీ తరువాయి

ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నో త్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలి చారా? నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందు కిచ్చారో చెప్పాలి. కాకి నాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా? ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వ హణ ఛార్జీలు చెల్లిస్తు న్నారా? లేదా? బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్‌తో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం కోసం గార్గ్‌ను అడ్వైజర్‌గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ, సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం.. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూసుకుంటుం దన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. నేరుగా ఫిలిప్పైన్స్ మంత్రితోనే ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అగ్రి మెంట్ చేసుకుని బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు ఉత్తమ్. మీరు సిఫారసు చేసిన వ్యక్తులకు బియ్యం ఇవ్వకుంటే స్కాం జరిగినట్టేనా అని హరీశ్‌ను ప్రశ్నించారు ఉత్తమ్.

# విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబా లకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

# పెన్షన్ సవరణకు ప్రధానికి బొగ్గు రిటైర్డ్ ఉద్యోగుల విజ్ఞప్తి

## ప్రధానమంత్రికి కోల్ ఇండియా, సింగరేణి మాజీ ఉన్నతాధికారుల విన్నపం

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23: దేశంలోని బొగ్గు గని కార్మికుల పెన్షన్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) తో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సి.సి.ఎల్.) సంస్థలకు చెందిన మాజీ చైర్మన్లు, సీఎండీలు, డైరెక్టర్లు సహా 75 మంది ఉన్నతాధికారుల బృందం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేసింది. ఈ ఉన్నత స్థాయి బృందానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసిఈ) కార్యవర్గ సభ్యుడు ఓంకార్ సింగ్ వ్యక్తిగతంగా ప్రధానమంత్రికి ఈ వినతి పత్రాన్ని అందజేశారు. దేశవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది పదవి విరమణ పొందిన బొగ్గు గని కార్మికుల పెన్షన్లు రిటైర్మెంట్ సమయంలో నిర్ణయించిన స్థాయిలోనే కొనసాగుతున్నాయని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయానికి అనుగుణంగా ఎలాంటి పెంపులు లేకపోవడం వల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ బృందం ఆందోళన వ్యక్తం చేసింది. దేశ వాణిజ్య ఇంధన అవసరాలలో 55 శాతం పైగా బొగ్గు రంగం నుంచే నెరవేరుతుండగా, ఈ రంగం ద్వారా కేంద్ర ఖజానాకు ఏటా రూ.70,000 కోట్లకు పైగా ఆదాయం లభిస్తోందని వారు పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలిచిన ఈ రంగంలో పనిచేసిన కార్మికులకు సరైన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే, కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్-1998 (సీఎంపీఎఫ్-1998) అమలులో ఉన్న లోపాలు, పెట్టుబడి నిర్ణయాల్లో పారదర్శకత లేకపోవడం వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను 2020లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన 12వ నివేదికలో ప్రస్తావించినప్పటికీ, ఇప్పటివరకు పరిష్కారం కాని పరిస్థితి నెలకొన్నదని వారు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో బొగ్గు పెన్షన్లను తక్షణమే సవరించడంతో పాటు ద్రవ్యోల్బణంతో అనుసంధానమైన పెన్షన్ సర్దుబాటు విధానాన్ని ప్రవేశపెట్టాలని, జనవరి-1998 కింద జమ చేసిన నిధులకు తగిన రాబడి కల్పించాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు గౌరవప్రదమైన ఆర్థిక భద్రతను అందించాలని ప్రధానమంత్రిని కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, కాలపరిమితితో కూడిన నిర్ణయం తీసుకుంటుందని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ పెన్షనర్స్ (ఏ.ఐ.ఏ.సి.పి.ఈ.), ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసిఈ) సంస్థలు ఆశాభావం వ్యక్తం చేశాయి. పెన్షన్ సవరణపై తక్షణ చర్యలు తీసుకుని రిటైర్డ్ కోల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేసిన వారిలో సింగరేణి మాజీ డైరెక్టర్లు ఉ.రాజారావు (ఈ అండ్ ఎం), ఎ.మనోహర్ రావు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), బి.భాస్కర్ రావులు ఉన్నారు.



# పశుపోషకులు గాలికుంటు వ్యాధి నివారణపై అప్రమత్తంగా ఉండాలి

### - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : జిల్లాలోని పశుపోషకులు గాలికుంటు వ్యాధి నివారణపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రచార రథాన్ని, కర పత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి కాగా, ఇది పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగానే ఉన్నప్పటికీ, పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యాధి లక్షణాలుగా పశువులకు అధిక జ్వరం నోరు కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పశు సంవర్ధక శాఖ డిడి డా.కుమారస్వామి, ఏడీ డా.గోపాలకృష్ణ, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక రంగం అభివృద్ధికి కృషి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 23 : జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు డి.పి.ఆర్. సిద్ధం చేసి పంపిస్తే తమ వంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (కర్ణాటక) వారు సోమశిల - అలంపూర్ పర్యాటక సర్క్యూట్ లో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సర్క్యూట్ పరిధిలో ఉన్న ఘనపూర్ ఫోర్ట్, శ్రీ రంగనాయక స్వామి దేవాలయం, తీర్మలాయ గుట్ట, చంద్రగడ్ కోట, సరళాసాగర్ తదితర ప్రాంతాల్లో పర్యాటకుల కొరకు మౌలిక సదుపాయాలు కల్పించి వనపర్తి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం చేస్తామని, ముందుగా డి.పి.ఆర్ సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ టూరిజం ప్రాజెక్ట్ మేనేజర్ వాత్సల్యను కోరారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వాత్సల్య మాట్లాడుతూ సోమశిల, అలంపూర్ పర్యాటక సర్క్యూట్ కేంద్రానికి వనపర్తి జిల్లా ఒక కేంద్ర బిందువుగా ఉందని, పర్యాటకులు ఇక్కడ బస చేసి చుట్టుప్రక్కల ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించి రావచ్చు అన్నారు. వనపర్తి జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమని, భూములు కేటాయిస్తే మౌలిక వసతులు అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ డి.పి.ఆర్ సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపిస్తే జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం , జిల్లా టూరిజం అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, ఆర్కిటెక్చర్ సాత్విక, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.




# సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలి
### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : జిల్లాలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచుతూ విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి కుటుంబం ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెడ్కో, విద్యుత్తు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన యోజన ప్రచార రథాన్ని, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గృహ వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. ఒక కిలోవాట్ నుండి మూడు కిలోవాట్ వరకు సౌర వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవచ్చని, దీని ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు. ఈ యోజన ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, రెడ్కో డీఎం మహేందర్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ టెక్నికల్ డీఈ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వే పనుల్ని వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 23 : జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వే పనుల్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న పలు నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై అధికారులతో చర్చించారు. కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ 34 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ పూర్తి అయినప్పటికీ ఇంకా సర్వే పూర్తి చేయకపోవడంపై సర్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వారంలోపు ఈ 34 ఎకరాల సర్వే పూర్తి చేసి, మార్చి 31 నాటికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసే విధంగా అడుగులు పడాలని ఆదేశించారు. జిల్లాలో గణపసముద్రం ప్రాజెక్టులో భాగంగా పెండింగ్లో ఉన్న 197 ఎకరాల భూసేకరణకు సర్వే పూర్తి అయిందని, ప్రిలిమినరీ నోటిఫికేషన్ మార్చి 31 లోపు పూర్తి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద డి 1, డి 5, డి 8, ప్యాకేజ్ 29 కు సంబంధించి 92 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ 2 వారాలలోపు కంప్లీట్ చేయాలని, పెగ్ మార్కింగ్ తో పాటే సర్వే విభాగం అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాన్ చెరువుకు సంబంధించి 18.82 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్, సర్వే ఏకకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీటి సరఫరా నిర్వహణకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇప్పుడే పరిష్కరించుకోవాలని సూచించారు. గతేడాది సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, లైన్లను మరోసారి సరిచూసుకొని ఈ ఏడాది అటువంటి సమస్యలు తలెత్తకుండా తెలియజేశారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శాఖ ఎస్ ఈ చంద్రశేఖర్, సర్వే ఏడి శ్రీనివాసులు, మిషన్ భగీరథ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 25న పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్

### - జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీస్ శాఖ తరపున మార్చి 25న "పోలీస్ మెగా మెడికల్ క్యాంప్" నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో జరుగుతుంది. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెగా క్యాంప్‌లో యశోధ ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు, భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అలాగే ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఐఎంఏ) సభ్యులు కలిపి సుమారు 30 మంది వైద్యులు సేవలు అందించనున్నారు. అదేవిధంగా పలివెల, అడవి ముత్తారం, భూపాలపల్లి, మహాదేవపూర్, కాటారం మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కూడా పాల్గొని ప్రజలకు వైద్య సహాయం అందించ నున్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధులు, కంటి, చర్మ, చెవి-ముక్కు-గొంతు (ఈఎన్‌టి), ఎముకలు-కీళ్ల నిపుణులు ప్రత్యేక సేవలు అందించనున్నారు. అదనంగా రక్తపరీక్షలు, 2డీ ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, గ్రామ పెద్దలు, ఆర్ఎంపీ డాక్టర్లు తమ గ్రామాల నుంచి గిరిజన ప్రజలను ఈ శిబిరానికి తీసుకువచ్చి, వారికి వైద్య సేవలు అందేలా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతం చేయడానికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యసంస్థల ప్రతి నిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

### - ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం
### - ప్రజాదివాస్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. జిల్లా ఎస్పీ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 10 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



వనపర్తి, మార్చి, 23 : ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్యతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారా నికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 55 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమ య్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదాలు కోర్టు ద్వారానే పరిష్కారం

### - వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 23 : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను చట్టబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా భూ వివాదాలలో పోలీసుల జోక్యం పరిమితంగానే ఉంటుందని ఆ ఫిర్యాదులు సివిల్ కేసులు కావడంతో వాటిని కోర్టుల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని ఎస్పీ సూచించారు. జిల్లాలో సివిల్, భూవివాదాల్లో పోలీసుల జోక్యం పరిమితంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవడం చాలా అవసరమని, కోర్టును ఆశ్రయించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అయితే మోసపూరిత చర్యలు, మధ్యవర్తి వ్యవహారాలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత, న్యాయం పోలీసు శాఖ యొక్క ప్రధాన కర్తవ్యమని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా పారదర్శకత, వేగవంతమైన స్పందన అందించడానికి కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ రోజు అందిన ఫిర్యాదుల్లో మొత్తం 12 ఫిర్యాదులు రాగా వాటిలో 4 భార్యాభర్తల మధ్య వివాదాలు, 7 భూ సంబంధిత వివాదాలు, 1 పరస్పర గొడవకు సంబంధించినవి ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### - కలెక్టర్ గరిమ అగ్రవాల్ - 167 అర్జీల రాక

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల, మార్చి 23 సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. రెవెన్యూ శాఖకుహౌ62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు-19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com